Regd. No: B/NL 18

ఏడిప్రతి 50 పైసలు

శుక్రవారం 17-9-76

మన్నికకు గట్టితనమునకు
గుడ్ యియర్
రబ్బరు బెల్టులు
వాడండి
—డీలరు—
సాధు నారాయణరావు
అండ్ కంపెని
నెల్లూరు. ఫోన్ . 929

నవోదయం

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 48 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 38

HAND LOOM
FURNISHINGS
SHIRTINGS
SUITINGS
SAREES
TOWELS
DHOTIES
LUNGIES etc.
MODERN STORES
TRUNK ROAD
NELLORE.

వేరుశనగనూనెకు ఇక తిప్పలు తప్పవచ్చు!

ధర కంట్రోల్ తొలగించ బడింది-గరిష్ఠధరకు ఒప్పందం కుదిరింది!

పౌరపాటు మానవసహజం. ఆ పౌరపాటును దిద్దుకోవడం విజ్ఞుల లక్షణం. వేరుశనగనూనె ధర కంట్రోలుకు సంబంధించి ఆంధ్రప్రభుత్వం యిటువంటి విజ్ఞతనే ప్రదర్శించింది. అందుకు వారిని అభినందించి తీరాలి!

ప్రఖ్యాని శ్రీమతి ఇందిరాగాంధీ మొన్న శేకర వ్యాటనలో హెచ్చరించింది. అత్యయిక పరిస్థితితో అన్ని దక్కబడిపోయాయనుకోకూడదని, అప్రమత్తంగా వుండాలని ఆమె అన్నది ఆ మాటలు అక్షరాలా నిజం అత్యయిక పరిస్థితితో అద్భుతమైన ఫలితాలు కలిగాయి; అందులో సందేహం లేదు. కాని స్వార్థపరశక్తులు ఎప్పుడూ అవకాశంకోసం ఎదురుచూస్తుంటాయి; నండుదొరికితే సంచించుకుంటాయి! వేరుశనగనూనెకు సంబంధించి అదే జరిగిందని మా అభిప్రాయం

ఎక్కడో బెంగుళూరులోనో, తమిళనాడులోనో వేరుశనగనూనెకు కరవు కొరత అన్నారుకాని; ఆంధ్రలో, అందునా నెల్లూరులో కొరతలేదు, ఆ సూచనలూ లేవు ముందు జాగ్రత్తగా కాబోలు, వేరుశనగనూనెకు అమ్మకం ధరలు నిర్ణయించవలసిందిగా ప్రభుత్వం కలెక్టర్లను ఆదేశించింది ఆ ప్రకారం నెల్లూరజిల్లాలో స్థానిక వుత్పత్తినూనె అయితే 10 కిలోలు రూ 67-80 లు గాను, ఇతరదోట్లనుండి దిగుమతి చేసుకున్నదైతే రూ 68-50 లు గాను నిర్ణయించడం జరిగింది. ఈ కంట్రోలు 7 తేది నుండి అమలుకు వచ్చిందన్నారు. అంతే; 6 తేది సాయంత్రం వరకు ఏ డిల్లరంగడిలో పట్టినా పుష్కలంగావుండిన వేరుశనగనూనె 7 తేది తెల్లవారేసరికి అదృశ్యమై పోయింది! అంగడికిపోతే నూనె లేదనే వరకు ప్రజలకు ఈ కంట్రోల్ సంగతే తెలియదు. నూనె కరవు కంట్రోలును ఎరుకపరిచింది!

ఉన్ననూనె అకస్మాత్తుగా ఎక్కడికి పోయినట్లు పన్న అధికధరను బట్టి కంట్రోల్‌ధర తమసగిట్టుబాటు కాదు కాబట్టి, నూనె అడడం మానేశామన్నారు డిల్లర్లు. వ్యాపారులు ఇతరదోట్లనుండి తెప్పించడం కొత్కాలికంగా మానివేసి వుండవచ్చు. అంతమాత్రానికే, ఆ ఒక్క రోజుకే వున్నస్టాకు అయిపోయిందా? ఉవ్వన్లోనేకాదు, వల్లెల్లోకూడా 7 తేదినుండి బొట్టునూనె దొరకడంలేదంటె ఏమనుకోవాలి? అనాటివరకు వున్నస్టాకు బిగబట్టి పోయినట్టుకాదా? కంట్రోల్ అనగానే బ్లాక్ మార్కెట్ చేయడానికి కల్పించిన కృత్రిమ కరవుకాదా? నిస్సందేహంగా యిది కృత్రిమ కొరతే. కృత్రిమ కరవే!

వేరుశనగనూనె ధర యిటీవల వారి దుడుకులుగా వుంటున్నది ఈ సంవత్సరం లోనే కిలో రూ 4-25 లకు అమ్మిన రోజులున్నాయి; కిలో రూ 8-00 ల వరకు అగాకాని దగసినరోజులున్నాయి. ధరతగ్గినా, హెచ్చినా వస్తువు కొరతమాత్రం లేదు, కంట్రోల్ అనేమాట లేకుంటే, ప్రభుత్వం వీళ్ళు పెట్టుకుంటే యిప్పుడూ ఈ కొరత వుండేదికాదు. ప్రభుత్వం ప్రవేశించడలదుకుంటే, యిటువంటి వరిస్థితులను ఎదుర్కొనడానికి సంసిద్ధమై వ్యవహరించాలేకనం కంట్రోల్ అని వూరుకుంటే, ఇదే గతి! ఢిల్లా అధికార్లు కొరత తీర్చడానికి విశ్వప్రయత్నం చేశారు; ఏమేమో ఏర్పాట్లు చేశారు. వారి ప్రయత్నంలో వంశాత్రం ఏమి

—కొరవ 12 వ పేజీలో



మా ఇంటి వేల్పు మా కంటి వెలుగు

మమ్ము ఆదరించి, అహర్నిశలూ మా అభ్యున్నతినే కాంక్షించిన
కరుణామయుడు,

మమ్ము తన గుండెలలో దాచుకొని, మా జీవితాలకు వెలుగు ప్రసాదించిన
ప్రేమమూర్తి,

మాపై నిరంతర ప్రేమాభిమానాలను వర్షించిన
అమృతహృదయుడు,

శ్రీ ఆల్తూరు రామిరెడ్డి

అదర్శప్రాయమైన నిర్మలజీవితంగడిపి, సెప్టెంబరు 9 తేదిన కన్నుమూశారు.

వారి ఉత్తరక్రియలు

సెప్టెంబరు 29, 30 తేదులలో మినగల్లులో జరుగుతాయి.

29 తేది శిలాప్రతిష్ఠ, 30 తేది శిలోద్యాసన

సామంతు రఘురామిరెడ్డి — సామంతు సుబ్బారెడ్డి — సీతారామమ్మ
మేనల్లుడు సామంతు గోపాలరెడ్డి — మధుసూదనమ్మ
సుదర్శనమ్మ — అల్లుళ్ళు. కుమార్తెలు.

జమీన్ రైతు

శ్రీ నళ నామ భాద్రపద బహుళ అష్టమి
17-9-1976 శుక్రవారం

జాతి సమస్య

దేశాభివృద్ధి పట్ల ఎంత శ్రద్ధ వహిస్తున్నామో, జనాభా పెరుగుదల పట్ల అంత పూనిక వహించకుంటే, ఆ అభివృద్ధి బూడిదలో పోసిన పన్నీరవుతుంది. ఎనిమిది నెలల క్రితమే మన దేశ జనాభా అరవైకోట్లు; ఈ జనసంఖ్య సంవత్సరానికి పాతికలక్షల వంతున పెరుగుతూపోతే, దాన్ని మనం అరికట్టుకోకపోతే, ఎంత అత్యధికంగా పండించినా, ఎంత పుత్పత్తి పెంచినా, ఎంత పాటుబడినా వట్టిదే; తిండి గుడ్డ నీడ కరవై పోతాయనేది సామాన్యుడికికూడా అర్థమయ్యే సత్యం. ఆ భయంకర పరిస్థితులను, ఆ విషమ సమస్యలను నివారించుకోవాలంటే, జనోత్పత్తిని ఇప్పటినుండి పరిమితపరచుకోవడం అవసరం. దేశాన్ని ఎదుర్కొంటున్న సమస్యలన్నిటిలోకి ఇది ముఖ్యాతిముఖ్యమైంది. అందువల్లే మన ప్రభుత్వాలు కుటుంబ నియంత్రణకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నాయి. ఈనెల 16 తేది నుండి కుటుంబ నియంత్రణ పక్షోత్సవాన్ని జరుపుతూ, ప్రతిరాష్ట్రానికి శస్త్ర చికిత్సల లక్ష్యాన్ని నిర్ణయించుటద్వారా కేంద్రం బ్రహ్మాండమైన పుద్యమాన్ని ప్రారంభించిందంటే కుటుంబనియంత్రణ దేశం పరిష్కరించుకోవలసిన మొదటి సమస్య కావడమే కారణం.

కుటుంబనియంత్రణ అవసరాన్ని వ్యక్తిగత కోణంనుండి ఈ పాటికే పెక్కుమంది గుర్తించారు; స్వచ్ఛందంగానే అమలు జరుపుకొంటున్నారు. అట్లాంటివారుకూడా తాము తమ కుటుంబాన్ని పరిమితపరచుకోవడంతో తమ బాధ్యత తీరిపోయినట్లు భావిస్తున్నారేకాని, అది జాతి సమస్య అని, దేశసమస్యలని అవగాహన చేసుకోవడంలేదు; ప్రజలందరూ కుటుంబ నియంత్రణాన్ని పాటిస్తేనే తమ కుటుంబానికి సుఖశాంతులని గుర్తించడంలేదు. కుటుంబనియంత్రణ విలువను అవసరాన్ని గుర్తెరిగిన విద్యావంతులైన మధ్య తరగతి వారిలో అటువంటి జాతీయ దృక్పథం రావాలి; వారిలో ప్రతివొక్కరు స్వచ్ఛందంగా కుటుంబనియంత్రణ ప్రచారకుడు, ప్రబోధకుడు, కృషికుడుకావాలి! కుటుంబనియంత్రణకు కొన్నివర్గాలు ఇంకా విముఖంగా వున్నాయి; మరికొందరు పుత్సాహంగా ముందుకు రావడంలేదు కుటుంబనియంత్రణ మతసూత్రాల విరుద్ధం కాదని రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ హైదరాబాదులో స్పష్టంగా చెప్పారు. కుటుంబనియంత్రణ మతవిశ్వాసాలకు, సాంప్రదాయాలకు విరుద్ధంకాని విషయం అటుంచి; మతాలకు కులాలకు ముడిపెట్టవలసిన సమస్యేకాదు. ఇది జాతి దారిద్ర్యానికులకు, అభివృద్ధి పతనాలకు సంబంధించిన సమస్య. జాతి అభ్యున్నతి మీద వ్యక్తి అభ్యున్నతి, కుటుంబ అభివృద్ధి ఆధారపడివుంటాయనేది వేరుగా చెప్పనవసరంలేదు. అందువల్ల ముస్లింలు కాని, క్రిశ్చియన్లు కాని, మరొక మతస్థులు కాని స్వీయ శ్రేయో దృష్టితో నైనా కుటుంబనియంత్రణను అమలు జరుపుకోవడం అవసరం.

విద్యావిహీనులైన హరిజన గిరిజన బలహీన వర్గాలలో అత్యధిక సంఖ్యాకులు కుటుంబ నియంత్రణకు యింకా పుత్సాహంగా ముందుకు రావడంలేదు ధనసంపద బదులు సంతాన సంపదైనా వుండడం మేలని వారి అభిప్రాయం. మగపిల్లవాడికోసం కొందరుకంటూపోతే, ఆడపిల్ల ముచ్చటతో కొందరు కుటుంబాన్ని పరిమితపరచుకోవడంలేదు. అజ్ఞానమేకాదు, ఈ వర్గాలలో ప్రచారం కూడాలేదు పోటాపోటీలుగా జనోత్పత్తి గావిస్తున్న ఈ వర్గాలను కుటుంబ నియంత్రణ పరిధికి తీసుకరావాలి. డబ్బు, ఇండ్లస్థలాలు, వుద్యోగాలు యిటువంటి ప్రలోభాలతోడు, ప్రచారం ప్రబోధం చాల ముఖ్యం. నిర్బంధంగా అమలు జరిపించడంకంటే, వారిలో ఆ అవసరాన్ని గుర్తింపు చేయుడంవల్ల శీఘ్రసత్ఫలితాలుంటాయి. ఇప్పుడు జరుగుతున్న కుటుంబ నియంత్రణ ప్రచారం చాలదు. సేవా సంఘాలు, రాజకీయపార్టీలుకూడా ముమ్మరంగా ఈ కర్తవ్యనిర్వహణకు పూనుకోవాలి శ్రీ సంజయ్‌గాంధి యువజనులకు ఈ కార్యక్రమాన్నివ్వడం ఎంతో సముచితంగా, ప్రశంసనీయంగా వుంది. యువకులు రంగంలోకి దిగితే కుటుంబనియంత్రణ కార్యక్రమం దిగ్విజయంగా నెరవేరుతుంది.

ఆరోగ్యశాఖ ఆపరేషన్లు చేయిస్తున్నది; క్యాంపులు నడుపుతున్నది; ప్రత్యేకంగా సిబ్బందిని నిర్వహిస్తున్నది. కాని ఈ ఆపరేషన్లలో తగినంతశ్రద్ధ, జాగ్రత్తలు వహించడంలేదని; ఆపరేషన్లు చేయించుకున్న పెక్కుమంది అస్వస్థులై పోతున్నారనే భయసందేహాలు ప్రజల్లో వున్నాయి ఇవి నిరాధారమైన అపోహలుకావు. ఈ అపోహలవల్లకూడా చాలమంది - ముఖ్యంగా హరిజన, గిరిజన, బలహీన వర్గాలవారు - వెనుకంజ వేస్తున్నారు. అందువల్ల ఆపరేషన్లు చేయడంలోనే కాదు, ఆపరేషన్ తర్వాత పూర్తి స్వస్థత చేకూరేవరకుకూడా ప్రత్యేక శ్రద్ధవహించడం అవసరం. కుటుంబ నియంత్రణ ఆపరేషన్లవల్ల యిబ్బందేమీ వుండదనే విశ్వాసాన్ని ఆరోగ్యశాఖ ప్రజల్లో కల్గించాలి.

మన రాష్ట్రంలో ఈ సంవత్సరం ఆరు లక్షల కుటుంబనియంత్రణ ఆపరేషన్లు జరిపించాలనే లక్ష్యాన్ని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ప్రకటించారు ఈ లక్ష్య సిద్ధికి ప్రతివొక్కరు చిత్తశుద్ధితో దోహదమివ్వాలి!

—

ఇందుపూరు గ్రామపంచాయితీకి

కొత్త బందెలదొడ్డి

నెల్లూరుజిల్లా పంచాయితి ఆఫీసరు వారి యస్. డిస్. నం 5492/74 ఎ 4 తే 15-9-76ది ఉత్తర్వు ప్రకారము కోవూరు తాలూకా ఇందుపూరు గ్రామంలో కొత్తగా పంచాయితివారి బందెల దొడ్డిని ఏర్పాటుచేసినాము. ఈమంచి అవకాశమును చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలందరు వినియోగించుకొన కోరుచున్నాము.

ఇట్లు,
విలూరు దశరథరామరెడ్డి
సర్పంచ్.

జనవాణి

ఆదివాసులు-హరిజనులు

హరిజనులను, ఆదివాసులను ప్రభుత్వం ఒకేలాగ చూడడం మంచిది. ప్రభుత్వం పేదలకిచ్చే అప్పులలోను, త్రోసివేతల్లోనూ ఈ రెండు కులాలవారి మధ్య తేడా చూపుతున్నది. హరిజనుల అప్పులలో సగం మొత్తాన్ని త్రోసివేస్తున్నది; ఆదివాసులకు త్రోసివేయడంలేదు.

హరిజనులకు అన్నివస్తువులమీద ప్రభుత్వంవేసే వడ్డి రు 100లకు నెలకు రు 4లు మాత్రమే. ఆదివాసులకుమాత్రం రు 5లు విధిస్తూంది. హరిజనులకిచ్చే అప్పులమీద ప్రభుత్వం వసూలుచేసే వడ్డి రు 4 లు; ఆదివాసులకైతే రు 5లు.

ఈ తారతమ్యాలు స్పర్థలవకాశమిస్తాయి. ఆదివాసులనుకూడా హరిజనులతో పాటు చూచి, అన్ని వసతులూ ఏర్పరచడం ప్రభుత్వ కనీసధర్మం.

నెల్లూరు — వెన్నెలకంటి రాఘవయ్య

★

కల్పవృక్షం తాటిచెట్టు

వనమహోత్సవాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం యివ్వడం సంతోషించదగిన విషయం. ఐతే కల్పవృక్షం అనదగిన తాటిచెట్లను ఎందువల్లనో విస్మరిస్తున్నారు. తాటిచెట్టు సులభంగా పెరుగుతుంది. ఒక ముట్టె నాటితేచాలు; ఇక పోషించనక్కరలేదు. పేదవాడు యిల్లు కట్టుకోవాలంటే నాలుగు తాటిమానులు, పదిమోపుల తాటాకైతే కొల్ల. కానీ ఆ పేదవాడే తాటి పండుతిని, ముట్టెను ఎక్కడంటే అక్కడ పారేస్తున్నాడు.

తాటిముట్టెను కాలితో నేలలోకి త్రొక్కితే అదే కొంతకాలానికి మొలకెత్తుతుంది. చేలగనిమలమీద, చెరువుకట్టలమీద తాటిచెట్లను పెంచడం మంచిది బ్రిటిష్‌వారిహయాంలో గవర్నమెంటు పొరంబోకుల్లో తాటిచెట్లు ఎక్కువగా వుండేవి. గ్రామాధికారులు కాపాడుతుండేవారు.

ఇది తాటిపండ్ల సీజను గనుక ప్రతిపల్లెలోను ప్రతివ్యక్తి పది ముట్టెలు నాటితే భావితరాలవారికి కొన్ని కోట్ల తాటిమానులను యిచ్చినవారమవుతాము.

పేడూరు —టి నారసింహారెడ్డి

★

కావలి పి. జి. సెంటరు-ప్రయాణసౌకర్యం

కావలికి 6 మైళ్ళలో తుమ్మలపెంటలో వున్న పోస్టు గ్రాడ్యుయేట్ సెంటర్‌కు తగినంత ప్రయాణసౌకర్యం లేకపోవడంవల్ల విద్యార్థులు ఇబ్బందిపడుతున్నారు. తుమ్మలపెంటకువెళ్ళే బస్సులు హైస్కూలు రోడ్డుమీద నిలబడ్తాయి. ఆ ప్రాంతంలో ఎండా వానలకు తలదాచుకోడానికి కనీసం ఒక బస్సు షెల్టరైనాలేదు తుమ్మలపెంట బస్‌స్టాండులోకూడా షెల్టర్‌లేదు.

లయన్స్‌క్లబ్‌వారు బస్సు షెల్టర్లు కట్టిస్తామని పి. జి. విద్యార్థుల సౌకర్యార్థం కావలిలోను, తుమ్మలపెంటలోను బస్సు షెల్టర్లు నిర్మించడానికి లయన్స్‌వంటి సేవా సంస్థలుకానీ, మునిసిపాలిటీగాని పూనుకోవాలి.

కావలి —ఎం. డి. ఖాదర్‌హుస్సేన్

★

ఇవేమి రోడ్లు?

నెల్లూరు మునిసిపాలిటీవారికి ఇటీవల రోడ్లమీద కాస్త శ్రద్ధకల్గుతూంది. ఇప్పుడిప్పుడే కొన్నిరోడ్లు బాగుపడుతున్నాయి; పరిశుభ్రమవుతున్నాయి. ఐతే పాత వాసనలు వదలని రోడ్లు యింకా చాలాగానే వున్నాయి!

సౌత్ స్టేషన్ లెవల్‌క్రాసింగ్‌నుండి హరనాథపురందాకా వున్నరోడ్డు - అది రోడ్డా? బండిలదొడ్డా? రిక్షాలోవెళ్తే ఒళ్ళు హూనం కావల్సిందే! సైకిళ్ళు కార్లు రిపేర్లకు వెళ్ళాల్సిందే! అమధ్య ఒకసారి కాస్త బాగుచేశారు. ఇప్పుడు డ్రైనేజి కనెక్షన్లకు కాలువలు త్రవ్వించిముందూ గుంటలు తవ్వేస్తున్నారు. దాంతో రోడ్డు పక్కి హరమైపోయి రాళ్ళు లేచిపోయాయి. కొండనాలుగు రాళ్ళు వచ్చి రోజూ కాళ్ళు బారుతున్నాయి. పైగా అంతటా గుంటలే! పై వెళ్ళే అడుగులు చూసి నడవాల్సి వస్తోంది. రామమూర్తి నగర్‌ను ఈ దుస్థితినుంచి కాపాడాలి.

నెల్లూరు —ఆర్ చంద్రశేఖర్‌సింగ్

★

వన్‌వే ట్రాఫిక్

నెల్లూరు ట్రంక్‌రోడ్డులో గాంధీబొమ్మనుండి ఎ.సి విగ్రహందాకా వన్‌వేట్రాఫిక్ అమలులోవున్న సంగతి నెల్లూరీయులకైతే తెలుసుకాని యితర ప్రాంతాలనుండి వచ్చే వారికి ఎట్లా తెలుస్తుంది? రోడ్డుకు అటువైపునకానీ, ఇటువైపునకానీ వన్‌వేట్రాఫిక్ అని తెలియజేసే బోర్డులులేవు. ఎక్కడైనా వన్‌వేట్రాఫిక్ వున్న చోట బోర్డులు పెడ్తారు కానీ మన ట్రంకురోడ్డులో మాత్రం ఎప్పుడూ బోర్డు పెట్టలేదు తెలియక వన్‌వేట్రాఫిక్ నిబంధనను ఉల్లంఘించిన వారిమీదకూడా పోలీసువారు పట్టుకొని కేసులు పెడ్తున్నారు. ఇది న్యాయమా?

—బహుదూరపు బాటసారి

— —

మేము-మీరు

కొందరు నెల్లూరి గొప్పవారు

స్వర్గీయ ఒంగోలు వెంకటరంగయ్యగారి గ్రంథం 'కొందరు నెల్లూరి గొప్పవారు'ను అనుసరిస్తూ మీరు ప్రచురిస్తున్న వ్యాసాలు బాగున్నవి. రావుబహదూర్ రేబాల లక్ష్మీనరసారెడ్డిగారి చరిత్ర, టౌనుహాలు నిర్మాణం, ప్రారంభంకథ మరెందరో ధనికులకు, పట్టణాలకు ఆదర్శప్రాయం ఈనాటికీ గుంటూరు, విజయవాడలకు అటువంటి, అంతటి టౌనుహాలు సంప్రాప్తం కాలేదంటే, అరవైసంవత్సరాలక్రితమే రెడ్డిగారెంత దూరదృష్టితో ప్రజాభ్యుదయం కోసం కృషిచేసినారో తెలుస్తుంది

ఆ టౌనుహాలులోనే ఆంధ్ర మహాసభ జరగడం, లార్డ్ పెంట్లాండ్ ఆంక్షలను యెదిరిస్తూ నాటకోత్సవం విద్యార్థులు అనభ్యసించి, ఆహాలు చూచి ఆనందించడం జరిగింది. ఆంధ్ర ప్రబోధపద్యాలు రాయప్రోలు వారివి, ఆంధ్రరత్న గోపాలకృష్ణయ్య మనోజ్ఞంగా పాడితే, రెడ్డిగారు ఆలాగు కోటుతో వస్తూవుండిరి అదోగొప్ప అనుభవం.

ఇంతకూ, గతించినవారి గాథలు యువజనుల ప్రబోధంకొరకై ప్రచురిస్తున్నారు. ఈనాడు బ్రతికివున్నవారెందరో ఆదర్శప్రాయులున్నారే, వారినిగురించి కొవ తాపాలు పొందడమేగాని, ప్రేమతో వ్రాసేవారుకావాలి. అందుకే నేను 150 మంది భారతదేశ సేవకుల గూర్చి 'Distinguished Acquaintances' అని రెండు వాల్యూములు ప్రచురిస్తున్నాను. అవేపడిఉందవున్నాను. ఐతే వాటిని తెలుగులోకి తర్జుమా చేసుకొని, ప్రచురించుకొని, వయోజనుల యువజనుల పుత్సాహపరచేవారేరీ.?

విజయవాడ —ఎన్. జి. రంగా

, , ,

రావుబహదూర్ రేబాల లక్ష్మీనరసారెడ్డి గార్నిగూర్చి ఎన్నోవిషయాలు వ్రాశారు, బాగుంది. వ్యాసంతోపాటు టౌనుహాలు ఫోటోకూడా ప్రచురించివుంటే మరింత ఆకర్షణీయంగా వుండేది. సాధ్యమైనంతవరకు ఆ శీర్షికలోవచ్చే నెల్లూరిగొప్పవారి ఫోటోలనుకూడా ప్రచురిస్తే బాగుంటుంది.

రాముడిపాళెం —కె. రామసుబ్బారెడ్డి

, , ,

టౌనుహాలును టౌనుహాలు అని పిలవడమే రావుబహదూర్ రేబాల లక్ష్మీనరసారెడ్డిగారు అభీష్టం అని 'కొందరు నెల్లూరి గొప్పవారు' శీర్షికలో వ్రాశారు. అదికాకపోతే 'లక్ష్మీనరసారెడ్డి పబ్లిక్ హాల్' అనడం సమంజసం. మరి యిప్పుడు టౌనుహాలుముందు 'శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డి పురమందిరం' అనేబోర్డు వుంది. ఆ బోర్డు యిటీవల వచ్చింది. దానివల్ల లక్ష్మీనరసారెడ్డి ఉద్దేశం నెరవేరడంలేదుకదా?

పోతే, ఇందులో మరొక చిటుకకూడా వుంది. మరికొన్ని ఏళ్ళ తర్వాత టౌనుహాలు నిర్మించింది ఏ లక్ష్మీనరసారెడ్డి అన్నది తెలియకపోయే అవకాశంవుంది. పైగా మరణించినవారి పేర్లముందు 'శ్రీ' వ్రాయడం మన సంప్రదాయంకాదు.

అరవయ్యేళ్ళ క్రితం లక్ష్మీనరసారెడ్డిగారు ఏ పేరుతో టౌనుహాలును పిలవాలని అనుకున్నారో అదే ఈనాడు వుండడం మంచిది.

కావలి — ఆర్. వెంకటరావు

, , ,

-కొరవ 12వ పేజీలో

మిద్దె బాడుగకు యివ్వబడును

ఆత్మకూరు బస్టాండు ప్రక్కన, మంచి వ్యాపార కూడలిలో ఒక హాలు, పది రూములు, ఆఫీసురూము, బాత్‌రూములు, లెట్రిన్‌ల వసతులపై మిద్దె భాగము బాడుగకు యివ్వబడును. కావలసినవారు క్రింది అడ్రసునందు సంప్రదించండి.

జి. పి. చౌదరి
నెల్లూరు రైతుడిపో
16/709 - తేమ్సుగార్డెన్ - నెల్లూరు - 2.

సత్యసాయిబాబా సంకల్పసిద్ధుడా? ఐంద్రజాలికుడా?

సత్యసాయిబాబా మీద 'బ్లిట్జ్' పత్రిక వువ్వెత్తున ప్రచురిస్తున్నది. 'కరెంట్' పత్రిక బాబా మహిమలను సవాల్ చేస్తున్నది.

వివాదాంశం సూక్ష్మాతిసూక్ష్మమైనది అదేమనగా, శూన్యంలో నుంచి పదార్థం వస్తుందా?

న్నది. దినదినం కార్పణ్యం పెరిగిపోతున్నది.

ఎంతైనా జ్ఞానియైనవాడు పూనుకుని పరిశీలిస్తేగాని వాస్తవం తెలియదేమో? కాని, జ్ఞానికి ఈ రభస గిట్టదేమో?

మమ్మల్నడిగితే ఎవడిపిచ్చి వాడికి వందం గనక పిచ్చివారల వివాదంవల్ల మనకేమీ బోధపడదు. సినిమా, సర్కస్

చుండి జగన్నాథం

రాదు అని మాంత్రికుల ప్రకటన. మాంత్రికులనగా మాజిక్, గారడీ చేసే వారు. మంత్రశక్తి విషయం వేరు. బహుశా వీరిని మాంత్రికులనేబదులు తాంత్రికులంటే సరిపోతుందేమో? ఐంద్రజాలికులని కూడా అనవచ్చునేమో?

ఐతే, బాబాను ప్రశ్నిస్తే, తన సంకల్ప శక్తివలన వస్తువులను సృష్టించగలనని ఆయన సమాధానమిచ్చినారు

అరవిందాశ్రమంలో వుండే మహా మేధావి, తత్వశీలి అయిన ఎం. పి. పండిట్‌గారిని ఈ విషయమై అడిగితే, వస్తుసృష్టి అరవిందయోగి బోధించే మార్గం కాదనీ, ఆశ్రమ సాధనలో దాని ప్రసక్తి లేదనీ అంటూ, ఆయన ఒక్క మాట అన్నారు: "అట్టి సృజనాత్మకశక్తి సంకల్పసిద్ధులకు సంభవం కావచ్చును. లేని వస్తువును కొత్తగా సంకల్పబలంద్వారా సృజించడం సాధ్యం." అట్టి శక్తి సత్యసాయిబాబా గారికి వున్నదా లేదా అనేది వేరే ప్రశ్న.

ఐంద్రజాలికులకు పండిట్ సమాధాన మిచ్చాడని మనం భావించవచ్చును. అందువలన, పండిట్ సమాధానం సత్యమైనదా?–సత్యమైతే, అది సత్యసాయి బాబా గారికి అన్వయిస్తుందా? అనే ప్రశ్నలు ఉత్పన్నం కాగలవు.

నిజం నిలకడమీదగాని తెలియదు

ప్రస్తుతం వాతావరణం కలుషితమై పోయింది.

బాబాను పరీక్షచేయవలెననే ఆసక్తి ఒకవైపునా, 'పరీక్షచేయడానికి మీరెవరు' అనే సవాల్ మరోవైపునుండీ వినవస్తు

వంటి వినోదం మిగిలిపోతుంది.

ఈశ్వరాంశ ఎవరిలో వున్నది తెల్పి చెప్పడం మహాకష్టం. ఈశ్వరతత్వం వున్నదని విశ్వసించేవారికి, ఇదిగో ఇదే రాజమార్గం.

భోగరతోవా యోగరతోవా
సంగరతోవా సంగవిహీనః
యస్య బ్రహ్మణి రమతే చిత్తం
నందతి నందతి నందత్యేవ– (శంకర భగవత్పాదుల భజగోవింద శ్లోకాలలో ఒక మణిపూస).

ఈశ్వరతత్వంలో విశ్వాసం లేదా?– ప్రపంచం, అంతరిక్షం, గోళాలు వగైరా సృష్టి కాదా?–అందువలన సృష్టికర్త లేడా?– సర్వం ప్రకృతిసిద్ధమా?–ఇటువంటి భావన మీ నమ్మకమైతే గొడవే లేదు. నిశ్చింతగా వుండండి. ఎవరు ఏదేవుడికి, ఏ బాబాకు మొక్కితే మీకేమి? అట్టి వ్యక్తుల అజ్ఞానాంధకారాన్ని మీరు తొలగించలేరు గనక సానుభూతితో వారి బోధలను పరికించండి. ఎప్పటికైనా జ్ఞానోదయమై మీలో కలిస్తే సంతోషించండి.

' ' '

మానవులను దైవసమానంగా ఆరాధించేటప్పుడు కలిగే సమస్య పైని ప్రస్తావించిన విషయం. మానవులను మహానాయకులుగా ఆరాధించేవారు తెచ్చిపెట్టిన సమస్యకూడా లేకపోలేదు మన లోకమాన్యుని విష్ణువు అంశగా నాలుగు చేతులతో చిత్రించిన పటములుండెను. గాంధీ మహాత్ముని చిత్రంక్రింద "పరిత్రాణాయ సాధూనాం, వినాశాయచ దుష్కృతాం– ధర్మసంస్థాప నార్థాయ సంభవామి యుగే యుగే" అన్న గీతాశ్లోకం రచింపబడినది. అంతవని జరిగితేగాని ఆనాటి దేశభక్తులకు, వారిని అనుసరించే సామాన్య జనానికి తృప్తివుండేదికాదు.

కాలక్రమేపీ ఆధోరణి మనలోమారింది. కాని, సైంటిఫిక్ సోషలిస్టులైన రష్యా కమ్యూనిస్టులు తమ గురువర్యుడు లెనిన్ కీర్తికాయుడు కాగానే, శరీరాన్ని ద్రావకంలో వుంచి, ఆ స్థావరాన్ని క్షేత్రంగా సిద్ధంచేసినారు. విగ్రహారాధనకు అలవడిన జనం లెనిన్ తర్వాత నాయకాగ్రేసరుడైన స్టాలిన్ మహాశయుణ్ణి సజీవంగా వుండగానే కీర్తించారు. అతడు గావించిన ఘోరాతిఘోరమైన దర్యలను సమర్థించారు. చివరకు భరింపశక్యం కాలేదు. అంతట, అతడి తర్వాత వచ్చిన కృశ్చేవ్ పుణ్యాన స్టాలిన్ విగ్రహారాధన (Personality cult) మాయమైనది. లెనిన్ శారీరక స్మారక క్షేత్రం అట్లే వున్నది.

–కొరవ 8 పేజీలో



సన్నకారు రైతుల అభివృద్ధి పథకంక్రింద ఆయిల్ యింజన్లు సరఫరాచేసిన నెల్లూరు జనతా ఇంజనీరింగ్ కంపెనీగారికి అత్మకూరు భూమి అభివృద్ధిబ్యాంకులో చెక్కుల అందజేస్తున్న రాష్ట్ర భూమి అభివృద్ధి బ్యాంక్ అధిపతి వి. రత్నసభాపతి.

ఉన్నమాట–

పార్లమెంటు సభ్యులకు పెన్షన్ వుచితమా? అవసరమా?

ఐదేళ్ళకాలం పార్లమెంటు సభ్యుడుగా వున్న వ్యక్తికి నెలకు రూ 300 ల వంతున పెన్షన్ వస్తుంది. అతని పదవీకాలాన్నిబట్టి ఆ పెన్షన్ రూ 500 ల వరకు పెరుగుతుంది. విమాన ప్రయాణాలు తదితర సౌకర్యాలనుకూడా పెంచుకుంటూ పార్లమెంటు సభ్యులు చట్టం చేసుకున్నారు.

పార్లమెంటు సభ్యులు కల్పించుకున్న ఈ సౌకర్యాలను రాష్ట్ర శాసనసభ్యులు కూడా కల్పించుకోబోతారు. గౌరవ వ్యక్తులు, హక్కులు అందరికీ ఒకటేగదా!

ఇతర దేశాలలో పార్లమెంటు సభ్యులు ఈపాటికే ఇటువంటి సౌకర్యాలను పొందుతున్నారని, మనమే ఆలస్యం చేశామని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ రఘురామయ్య సమర్థిస్తూ చెప్పారుకాని, ప్రజలు మాత్రం దీనిని హర్షించడంలేదు.

పార్లమెంటు సభ్యత్వంకాని, శాసనసభ్యత్వంకాని సేవావకాశానికి ఎన్నుకో బడే పదవులేకాని, వుద్యోగాలుకాదు. సభ్యత్వకాలంలో జీతాలు గీతాలు పొందినా, అవి గౌరవవేతనాలక్రింద పరిగణింపబడుతున్నాయేకాని, వుద్యోగులవలె బ్రతుకుతెరువు నౌకరీలక్రింద భావింపబడడం లేదు. ప్రభుత్వోద్యోగులకువలె పింఛను తీసుకుంటుంటే విపరీతంగా అస్థాయీ అవుతుంది. ఇప్పుడు అనుభవిస్తున్న గౌరవమూ తగ్గుతుంది.

ఐదేళ్ళ లేక ఆరేళ్ళకు ఒకమారు వందల మంది పార్లమెంటు సభ్యులు వస్తుంటే, వారికి పెన్షన్లుయిస్తూ పోతే, కొంతకాలానికి ఆమొత్తం ఎంతవుతుంది? అది భరించతగినదేనా? అసలు పెన్షన్‌యివ్వడమనేది అవసరమా? పెన్షన్ యిస్తేనేకాని వస్తుజీవనం సాగని పరిస్థితి ఏ పార్లమెంటు సభ్యునికైనా కలుగుతుందా? ఇవన్నీ ఆలోచించతగిన, విమర్శించదగిన విషయాలు. ఇప్పటికే పార్లమెంటు సభ్యులంటే అదో స్వర్గంలో జనులుగా చూడబడుతుంది. వాళ్ళకిచ్చే జీతాలు, అలవెన్సులు, గృహవసతులు వగైరాలు తదితర సౌకర్యాలుచూస్తే, మనదేశంలోని సామాన్యుడికి అమరసుఖాలుగా కనబడతవి. పార్లమెంటు సభ్యులకు కనీస వసతులు కల్పించవలసిన అవసరం వున్నది. తప్పక కల్పించవచ్చు; కాని వారిని పార్లమెంటుకు

యథార్థవాది

–కొరవ 8 వ పేజీలో

ఎండావానల భయంలేదు

ఎవరు ఎన్ని నిర్వచనాలు చెప్పినా మనదేశంలో సామాన్య ప్రజలందరికీ తినడానికి తిండి, కట్టుకోను బట్ట, ఉండటానికి యిల్లూ ఏర్పాటుచేయటం– యిదే సోషలిజం.

ఒకపూట పస్తుండవలసివచ్చినా తట్టుకోవచ్చుగాని, చెట్లక్రింద జీవితాలు గడపడంమాత్రం ఈరోజుల్లో దుర్భరం.

మన గ్రామీణ ప్రాంతాల్లో సొంతయిల్లులేని కోట్లాది ప్రజలకు ఏదోవిధంగా తలదాచుకొనే వసతి కల్పించడం తక్షణ కర్తవ్యం.

కొందరు యితరుల స్థలాల్లో యిళ్ళువేసుకొనివుంటూ వుంటారు. భూస్వాముల పొలాల్లో యిళ్ళువేసుకుని జీవిస్తున్నవాళ్ళూ వున్నారు. అది తనదేకాని స్థలం తనదికాదు. ఏ క్షణాన అయినా భూస్వామి లేచిపొమ్మని బలవంతపెట్టవచ్చు. అందువల్ల ఆవిధంగా యిండ్లువేసుకొని వుంటున్నవారికి ఆయాస్థలాలమీద యాజమాన్యం కల్పిస్తూ మన రాష్ట్రంలో శాసనం చేశారు. ఈ విధంగా 35 వేల కుటుంబాలు లాభపడుతాయి.

గ్రామీణ ప్రాంతాల్లో పేదవర్గాలవారికి మాగాణిభూమి అయితే 3 సెంట్లు, మెట్ట అయితే 6 సెంట్లు యింటిస్థలాలుగా మంజూరుచేస్తున్నారు. 1975 జూన్ నాటికి 1,95,000 కుటుంబాలకు యీ ప్రయోజనం చేకూరింది. 20 సూత్రాల కార్యక్రమం ప్రకటించబడిన తర్వాత దీనికోసం బడ్జెట్ కేటాయింపు రు 1½ కోట్లనుండి రు 2½ కోట్లకు పెంచారు.

భూమి సేకరణ చట్టంలో మార్పులుచేసి, కలెక్టర్లకు అదనపు అధికారాలు యిచ్చారు.

1975 ఏప్రిల్ నుండి నేటివరకు 4 లక్షల 66 వేల కుటుంబాలకు యింటిస్థలాలు యిచ్చారు. మొదట్లో అనుకున్న లక్ష్యం 3 లక్షల కుటుంబాలు.

సమాచార, పౌరసంబంధశాఖ, హైదరాబాదు.

DIPR 13/76-77

అర్ధశతాబ్దపు కలలపంట- నాగార్జున విశ్వవిద్యాలయం

శ్రీ మండలి వెంకటకృష్ణారావు
(విద్యా సాంస్కృతిక వ్యవహారాలశాఖ మంత్రి)

గుంటూరు-విజయవాడ ప్రాంతాల ప్రజలు తమప్రాంతంలో విశ్వవిద్యాలయ స్థాపనగురించి దీర్ఘకాలంగా కంటున్న కలలు ఈనాడు ఫలించాయి. ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటుచేసే సందర్భంలో ఆంధ్ర ప్రాంతానికి నడిబొడ్డున విజయవాడలో దానిని స్థాపించాలని మొదట అనుకున్నారు. అయితే కారణాంతరాలవల్ల ఆ విశ్వవిద్యాలయాన్ని విజయవాడలో కాకుండా విశాఖపట్నంలో 1926లో నెలకొల్పడం జరిగింది. ఇది విజయవాడ ప్రాంత ప్రజానీకానికి కొంత బాధ కలిగించినమాట వాస్తవమే. వారు నిరాశ చెందారుకూడా. విశాఖపట్నంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం స్థాపించిననాటినుంచి గుంటూరు-విజయవాడప్రాంతంలో మరొక విశ్వవిద్యాలయం ఏర్పాటుకావాలని ప్రజలు కోరుతూ వచ్చారు. 1953 లో ఆంధ్ర రాష్ట్రం ఆవిర్భవించింది. ఆంధ్రరాష్ట్ర హైకోర్టు గుంటూరులో ఏర్పాటుచేశారు. ఈ ప్రాంతప్రజలు దీనివల్ల కొంతవరకు సంతోషపడ్డారు. అయితే 1956లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఏర్పడినప్పుడు ఈ హైకోర్టు హైదరాబాదు నగరానికి తరలింది. అప్పుడు ఈ ప్రాంతంలో ఒక విశ్వవిద్యాలయం ఏర్పాటుకావాలనే అభ్యర్థనను ప్రజలు పునరుద్ఘాటించారు. విశ్వవిద్యాలయ స్థాపనకై ఈ ప్రాంత ప్రజల ప్రగాఢవాంఛ అర్ధశతాబ్ది తరువాత నెరవేరింది. విజయవాడ-గుంటూరుమధ్య కాకుండా గుంటూరు ప్రాంతంలో నాగార్జున విశ్వవిద్యాలయం ఏర్పాటుతో ఈ ప్రజల సుందర స్వప్నాలు ఫలోన్ముఖమయ్యాయి. మన ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు చూపిన శ్రద్ధాసక్తులు, వారి కార్యోత్సాహం, విశ్వవిద్యాలయాల గ్రాంట్లసంఘం, శేందళ విద్యామంత్రి ప్రజల అభీష్టంవట్ల చూపిన సదవగాహన, ఆదరభావం ఈ విశ్వవిద్యాలయ స్థాపనకు దోహదంచేశాయి.

నాల్గవ పంచవార్షికప్రణాళికాకాలంలో కొత్తగా విశ్వవిద్యాలయాలు వేటినీ నెలకొల్పేందుకు వీలులేదని ప్రణాళికాసంఘం సూచించింది. అయితే పొస్టుగ్రాడ్యుయేట్ కేంద్రాలను మాత్రం నెలకొల్పవచ్చునని, అటుతర్వాత వాటిని సమగ్రమైన విశ్వవిద్యాలయాలుగా రూపొందించుకోవచ్చునని ప్రణాళికాసంఘం సిఫార్సుచేసింది. కృష్ణా-గుంటూరు జిల్లాలోని ప్రజలకు 200 మైళ్ళ పరిధిలో పోస్టుగ్రాడ్యుయేట్ విద్యాసౌకర్యాలు లేవు అందుచేత ప్రణాళికా సంఘం చేసిన సిఫార్సు దృష్ట్యా గుంటూరు సమీపాన పోస్టుగ్రాడ్యుయేట్ కేంద్రం ఒకటి 1967 జూలైలో స్థాపించబడింది. దీంతోపాటు వరంగల్లు, అనంతపురంలలోగూడా రెండు పోస్టుగ్రాడ్యుయేట్ కేంద్రాలు ఏర్పాటయ్యాయి గుంటూరు పోస్టుగ్రాడ్యుయేట్ కేంద్రం గుంటూరు జిల్లా నల్లపాడులోగల ప్రభుత్వ పాలిటెక్నిక్ భవనాలలో తాత్కాలికంగా ఏర్పాటయింది. గణిత శాస్త్రం, తెలుగు, ఆంగ్లము, అర్థశాస్త్రం, వాణిజ్యశాస్త్రం, రాజకీయశాస్త్రం, రసాయనశాస్త్రం, వృక్షశాస్త్రం, జంతుశాస్త్రం-మొదలు ఈ శాఖలలో బోధనాసౌకర్యాలు ఏర్పాటయ్యాయి. అటుతర్వాత చరిత్ర, పురావస్తు శాఖలనుకూడా చేర్చారు. వాఙ్మయసంఘం 1951 లో ఆంధ్రరాష్ట్ర రాజధానికి మారిపోయిన ప్రాంతాన్నే పోస్టుగ్రాడ్యుయేట్ కేంద్ర స్థాపనకు ఎన్నుకోవడం జరిగింది. 300 ఎకరాల విస్తీర్ణంగల ప్రాంతం ఇదివరకే సేకరించబడింది. ఆంధ్రవిశ్వవిద్యాలయం మరో 200 ఎకరాల ప్రాంతం కావాలనికోరింది విద్యాభివృద్ధిదృష్ట్యా చూసినట్లయితే కృష్ణా-గుంటూరుప్రాంతం ఎప్పుడూ అగ్రగామిగానే వుంది. సెకండరీస్థాయిలోనూ కాలాల స్థాయిలోనూకూడా ఈప్రాంతంలో విద్యాసంస్థలు అధికసంఖ్యలో వున్నాయి. ఈ ప్రాంతంలోని వ్యవసాయాధారిత విద్యాభివృద్ధి సత్వరంగా జరిగే ఉత్తమ సంస్థలాయి మనకుకనుపిస్తుంది. అంతే కాదు, ప్రాచీన కాలంనుంచికూడా ఇది విజ్ఞాన వికాసానికి నిలయంగా వర్ధిల్లింది. ఆదార్య నాగార్జునుడు వ్యాపించిన తన విద్వాపీఠాన్ని శిక్షణాలయం మొదటి శతాబ్ది ప్రాంతంలో కృష్ణాతీరాన నాగార్జున కొండవద్ద నెలకొల్పినసంగతి అందరికి విదితమే ఇది గుంటూరుకు దాదాపు 150 కి.మీ దూరంలోవున్నది. ఈ ఆదార్య సత్తముడు వల్లభిప్రాంతం వాడు. బౌద్ధనాగార్జునుని జగద్విఖ్యాత విద్యాకేంద్రానికి చైనా, టిబెట్, సిలోన్ మున్నగు దేశాలనుండి విద్యార్థులు ఆదార్యులు వచ్చేవారు ఈ విద్యాకేంద్రం మూలంగానే ఆంధ్రదేశానికి ప్రపంచమంతటా కీర్తిప్రతిష్ఠలు పెంపొందాయి. నాగార్జునుని విద్యాపీఠానికి ఆంధ్రశాతవాహన

—కొరవ 01వ పేజీలో



వందేళ్లనాటి కాలేజీలు- దక్షిణాదిలో విద్యాప్రగతి

గోపాలకృష్ణ

"అమరావతి పట్టణమున బౌద్ధుల విశ్వవిద్యాలయము స్థాపింపుడు...." అ స్వర్ణయుగం దరిద్ర గర్భంలో దాగివుంది, ఇన్నాళ్ళకు పునర్జన్మ దాల్చిందా అన్నట్లు గుంటూరులో నాగార్జున విశ్వవిద్యాలయం ఊపిరిపోసుకుంది. ఇది ఆంధ్రుల చరిత్రలో ఒక భవ్యప్రస్థానం మన చదువుల పరంపరలో మరొక పర్వం విరిసిన ఈ శుభతరుణంలో గత కాలాన్నొకసారి స్మరణకు తెచ్చుకోవడం, దక్షిణభారతదేశంలో విద్యాప్రగతి ఏ బాటలో వయనించిందో కేవలమాత్రంగా నైనా దర్శించుకోవడం అవసరం

విద్యామంత్రి మండలి వెంకటకృష్ణారావుగారి వ్యాసంలో ఆంధ్ర విశ్వవిద్యాలయ స్థాపన 1926 లో జరగడం, తదనంతర పరిణామాలు స్థూలంగా ప్రస్తావించబడ్డాయి. మనం అంతకంటే కాస్త వెనక్కువెళదాం

తమ మత్సవదారమే అంతరంగికోద్దేశంగా క్రైస్తవ మిషనరీలు స్థాపించిన విద్యాలయాలు దక్షిణాదిన విద్యావ్యాప్తికి తొలిమెట్టుఅయితే; 1857 లండన్ యూనివర్సిటీనమూనాలో, నెలకొల్పబడిన మద్రాసు విశ్వవిద్యాలయం మలిమెట్టుగా చరిత్రకారులు పరిగణిస్తారు అంతకు మునుపు, 1641 లో ఈస్టిండియా కంపెనీ వారిచే స్థాపించబడిన మద్రాసుహైస్కూలు నుండి ప్రొఫిషియెంట్ పట్టా పొందడం మనకగావుండేది; ప్రభుత్వోద్యోగాలకది అర్హతాపత్రంగా ఎంచబడేది 1854 లో డైరెక్టరాఫ్ పబ్లిక్ ఇన్స్ట్రక్షన్ శాఖ ఏర్పాటుకావడం, పాఠశాలలకు వివిధ నిధులు మంజూరుచేయడం విద్యారంగంలో ఒక పెద్దమలుపు. ఐనా మద్రాసు విశ్వవిద్యాలయం స్థాపించబడేదాకా మన విద్యావిధానం క్రమబద్ధంకాలేదు.

గతశతాబ్దపు ఉత్తరార్ధం మద్రాసు ప్రెసిడెన్సీలో ఎన్నోప్రాథమిక పాఠశాలలేర్పడ్డాయి అవి పట్టణాలకు, సంపన్న సీమలకేగాక పల్లెప్రాంతాలకూడా విస్తరించాయి ఐతే ప్రాథమిక పాఠశాలల్లో ఐదవతరగతిదాకు, ఆరవతరగతికి సెకండరీ పాఠశాలలు గడవత్రొక్కేవారిసంఖ్య దాదాపు వంచితంగానే వుండేది; చదివేమంది కొడరు ఆ 'ఉన్నతవిద్య'లో ప్రవేశించేవారు అందుకు కారణాలనేకం. ప్రాథమిక పరీక్షల్లో కృతార్థులుకావడం కష్టతరంగావుండేది; తీకాలు చెల్లించడం ఒక సమస్యగావుండేది; పై చదువులకు పై వూళ్ళకు వెళ్ళడం దుర్లభంగా వుండేది. ఆర్థికవనరులేర్పడినవారే సెకండరీ పాఠశాలలకు పట్టణాలకు వెళ్ళేవారు.

సెకండరీవిద్య కేవలగతితో విడిలో స్కూళ్ళలో ప్రారంభమై, మెట్రిక్యులేషన్‌తో హైస్కూళ్లలో అంతమవుతుంది. యూనివర్సిటీ చదువులకు ఇదే పునాది; ఇంగ్లీషు భాషా వ్యాప్తికి ఇదే ఆధారం.

ఈ కాలేజీలు – అన్నీ మద్రాసు విశ్వవిద్యాలయానికి అనుబంధంగా వుండేవి. వాటికి మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజి తల్లిగా మారింది. ఒక్క ప్రెసిడెన్సీ కాలేజి తప్ప, మిగతావన్నీ ఆర్ట్స్‌కాలేజీలే; వాటిలో ఆర్ట్స్‌లోను, సైన్సులోను ఎఫ్ ఎ, బి ఎ. కోర్సులుండేవి. ప్రెసిడెన్సీ కాలేజిలో మాత్రం బి. ఎల్., ఎంబిబిఎస్, బి ఎస్సీ-గ్రూప్ కోర్సులుండేవి; వాటికి సంబంధించిన

మెట్రిక్	—	937
ఎఫ్ ఎ	—	149
బి. ఎ	—	62
బి ఎల్.	—	16
ఇంజినీరింగ్	—	5
ఎం.బి.బి.ఎస్.	—	1
మొత్తం		1,170

ఇదే దశాబ్దంలో బొంబాయిలో మెట్రిక్ విద్యార్థులు ఇరవైమంది, బి. ఏ. డిగ్రీ పొందినవారు నాలుగింతలు వుండేవారు. ఇకే మరొక పదేళ్ళలో మన విద్యారంగం దాదాపు ముందుకు నడిచిందనే చెప్పాలి. 1876 నాటికి – అంటే నిన్నగాక వందేళ్ళ క్రితం – మద్రాసు ప్రెసిడెన్సీలో మెట్రిక్ పాసైనవారినంఖ్య 4968; ఎఫ్. ఏ-1371, బి. ఏ-401, బి ఎల్-88, బి ఇ-9, ఎం బి బి ఎస్-9 ఇంకొక దశాబ్ది గడిచేసరికి బెంగాల్ రాష్ట్రాన్ని

—కొరవ 10 వ పేజీలో

శ్రీ రామకృష్ణా యాత్రా
స్పెషల్ సర్వీస్
ఫోన్: 922
7121, గోపురంవిధి - రంగనాయకులపేట - నెల్లూరు
సంపూర్ణ దక్షిణదేశ యాత్రలకు
మా స్పెషల్ బస్సులు 15-10-76 తేదిన బయలుదేరును
20 రోజులు 2 పూటల భోజనంతో
డీలక్సు బస్సుచార్జి : రూ 400.00 లు
ఆర్డనరి బస్సుచార్జి : రూ 335.00 లు
పూర్తి వివరములకు మాతో సంప్రదించండి
ఆర్గనైజర
కె. జి. కృష్ణమూర్తి.

"ఇదంతా వీకోసమా, మాకోసమా?"

—కావలిసభలో బలహీనవర్గాలవారికి శ్రీ కొత్త రఘురామయ్య సూటిప్రశ్న

కావలి రాజకీయ తులాధారంలో ఇరు వైపులా సరితూకంగా వున్నాయనిపించేందుకు, ఒకదానికొకటి ఏమాత్రం తీసిపోవని జనంలో నమ్మకం కలిగేందుకు అటూయిటూ అడపాదడపా సభలు సంబరాను తరగడం, బలాబలాం ప్రదర్శించుకోవడం మామూలు. ఎవరిపిచ్చి వారికానందంకదా? ఆమాటకొస్తే ఒక్క కావలిలోనే ఆగయేయి? వర్గరాజకీయాలు రాజ్యం చేస్తున్న ప్రతిచోటా—అవినాభావంతో తూర్పుల మంత్రా వెదికినదొరకదుకదా!- ఇరవైపులు ఎటొచ్చీ కావలిలో యిప్పుడు కాస్త మోతాదు మీరుతున్నాయి, అంతే! అమధ్య మాజీమంత్రివర్యులు శ్రీ యానాదిరెడ్డి కొంచెం నందడిచేశాడు. ప్రతిపక్షాలు అనిపించాడు. ఇప్పుడు దాన్ని ఫీజీవేసి, తానూ సరిసమానం—లేదా ఒకతులం అధికం—అని పించబోయడంకా అన్నట్లు ఎమ్మెల్యే శ్రీ గొట్టిపాటి కొండవనాయుడు 7 తేదీ కేంద్రమంత్రి శ్రీ కొత్త రఘురామయ్య, రాష్ట్రమంత్రులు చేబ్రోలు హనుమయ్య, ఆనం వెంకటరెడ్డిగార్లను కావలికి తీసుకొచ్చి హడావుడి చేశాడు.

ఊరగిమిట్టపోకే ఎడ్లకొమ్ముల వెళ్ళాయి పూలమాలల తోరణాల! మంత్రులు నేల మీద కాలుమోపనే వీలులేనంతగా కురిసిందా అనిపించింది తొలికార్యక్రమం – జీ. డి. నాయుడు ఇప్పటిట్యూట్ చూడడం, నాయుడుగారి విగ్రహాన్ని రఘురామయ్యగారు ఆవిష్కరించడం. హనుమయ్య, వెంకటరెడ్డిగారు చెరొక వర్కుషాపుకు రిబ్బన్లు కత్తిరించడం. తర్వాత ఆర్ టిసి. ఉద్యోగుల సభ. ప్రయాణీలంతో మర్యాదగా వ్యవహరించవలసిందిగా కండక్టర్లు, డ్రైవర్లకు హనుమయ్య హితవుచెప్పారు. ఏంటా?

తర్వాత శ్రీరాం థియేటరులో పొగాకు సభ. నాట్లసీజనైనా పొగాకు ధర తొక్కిడిగానే వచ్చారు ఇండియా టుబాకో డెవలప్‌మెంట్ కౌన్సిల్ అధ్యక్షుడుశ్రీ వివి. శివయ్యాధ్యక్షత్వించారు. ఆహ్వానసంఘాధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి కొండవనాయుడు



రైతుల బాధలను సాంగోపాంగంగా వివరించాడు. ఢిల్లాలో 1966-67లో 385 ఎకరాలతో మొదలైన తేలికరకం పొగాకు 1975నాటికి త్రిగుణీకృతమై వందల్ని 45000 ఎకరాలదాకా విస్తరించిందని; ఈ రకం పొగాకు నాణ్యమైనదిగా విదేశీవాణిజ్యంలో పేరుపడిందని; కాబట్టి పొగాకు రైతుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని; కావలిలో పొగాకు పరిశోధనాకేంద్రం స్థాపించాలని ఆయన కోరాడు

రైతు ప్రతినిధులుగా శ్రీ వెలిసి అప్పయ్య, శ్రీ చక్రారెడ్డి, పొగాకుబోర్డు తరపున శ్రీ మూశిధరరావు, శ్రీ గరిక పాటి సీతారామయ్య, వాణిజ్య ప్రతినిధిగా శ్రీ మద్ది వెంకటరత్నం ప్రసంగించారు. రైతులందరిదీ ఒకేమాట, ఒకేకోరిక—పొగాకుకు గిట్టుబాటుధర కల్పించాలి అని అందుకు వేలం యార్డులు ప్రవేశపెట్టమన్నారు. మార్కెటింగులో సాగుతున్న వ్యాపారుల పెత్తనాలకు కళ్ళెం వేయాలని, గ్రేడింగ్‌లో స్టాండర్డ్ నిర్ణయించాలని, పొగాకుబోర్డు కొనుగోలులో ప్రవేశిస్తే వ్యాపారస్తుల గుత్తాధిపత్యానికి అడకట్టు కాగలదని రైతు ప్రతినిధులు, బోర్డులోని అనధికారులు గుర్తించవలసిందిగా చెప్పారు. పొగాకువంటకు ధీకూపతకం కావాలన్నారు; పొగాకు లెవీలో బోర్డుకు కొంతవాటా యివ్వాలన్నారు; అ మొత్తంతో పొగాకు గ్రామాలకు రోడ్లు, రవాణా సౌకర్యాలు యేర్పరచుకోవచ్చునన్నారు.

రైతుకు గిట్టుబాటుధర విషయంలో బోర్డుకృషి చేస్తుందని, రైతు శ్రేయస్సు దృష్ట్యా వ్యాపారులపై అంకుశం విధించగలదని మూశిధరరావు అన్నారు. రఘురామయ్యగారు పొగాకు బాంధవుడని వినుతించారు శివయ్యగారు.

రవాణా మంత్రి శ్రీ చేబ్రోలు హనుమయ్య—బడ్జెటు ప్యాసు చేసుకునే అధికారం పొగాకు బోర్డుకే వుండాలని, పొగాకు రైతులకు దగ్గరలో రిజిస్ట్రేషన్ సౌకర్యం వుండాలని సూచించారు. మంత్రి

గౌరవ 11వ పేజీలో

హీనమైన ధరలు-చుక్కలంటే ఖర్చులు

ఇక సేద్యం సాధ్యమా?

వ్యవసాయరంగం తీరని అందోళనను, అవేదనను కల్గిస్తున్నది ఇది ఈనాడు ప్రారంభమైన అందోళనకాదు; రెండేళ్ళ నుండి రైతులను కలవరపరుస్తున్నది, కంగారుపెడుతున్నది. ఒకవైపు అధిక దిగుబడినిచ్చే వరిరకాలతో అత్యధికంగా వండించాలనే వుత్సాహం; ఇంకోవైపు గిట్టుబాటు కాని ధరలు, వ్యవసాయకూలీల యిబ్బందులతో నిరుత్సాహం. ఇక సేద్యం చేయగలమా అనే ప్రశ్న పల్లెటూళ్ళలో ప్రతిధ్వనిస్తున్నది.

వ్యవసాయఖర్చులకు, ధాన్యం ధరలకు పొందికే లేకుండాపోయింది. వ్యవసాయానికి అవసరమైన వస్తువుల అధిక ధరలు అన్నునే నిల్చిపోయాయి; ధాన్యంధరమాత్రం సగానికిసగం తగ్గిపోయింది. నాలుగు నెలలో,ఆరుమాసాలో రాత్రింబవళ్ళు శ్రమపడితే ఎకరాకు రెండుమూడు వందలు కూడా మిగలడంలేదు. అననుకూల పరిస్థితులవల్ల తక్కువవంట వచ్చినవాడికి, ఖర్చులు చేతివి పెట్టుకోవలసివస్తుంది. ఇదీ కాక వ్యవసాయం మునుపటివలెకాదు; పెట్టుబడిపెట్టాలి; ఎకరాకు కనిసం ఏడెనిమిది వందల రూపాయలు చేతిలో పెట్టుకొని దిగాలి. గిట్టుబాటుగావుంటే, ఆశాజనకంగావుంటే, సుఖంగావుంటే విడవకుండా చేయగలగుతారు. నష్టమైతే, కష్టమైతే ఎంతకాలం నిలువగలరు? ఎక్కడనుండి, ఎంతని అప్పుతెచ్చిపెట్టగలరు? గ్యామిణ ప్రాంతంలో అప్పుయిచ్చేవాడెడి?

వున్నదనుకోండి;మామూలు సమయంలో లేదు. అదీకాక మొగుళ్ళకు ఆరునెలల పైరు; అధిక దిగుబడిరకంకాదు. ఎకరాన పరాసరి మువ్వందుం (12, 13 క్వింటాళ్లు) పండితేగొప్ప! అటువంటి రకానికి పెట్టిక రూ 714 కాదుగదా, ప్రస్తుతమున్న రూ. 840 ధరకూడాగిట్టదు. ఇక తక్కువరోజుల ఎడగారు పైర్లున్నాయి. వాటికి ఖర్చు ఎక్కువ, శ్రమ ఎక్కువ, పెట్టిక వద్దుం

-గౌరవ 12వ పేజీలో

'కణ్ణగి' 31/4 పుట్లు పండిందట!

గూడూరుతాలూకా నెల్లూరువల్లి రైతు శ్రీ నేదురుమల్లి వెంకటకృష్ణారెడ్డికి 'కణ్ణగి' వరి ఎకరాకు 31/4 పుట్లదంతున పకడినట్లు శాస్త్రవేత్తన్నది అయనవ్రాయలేదు. పావం, శాస్త్రోక్తంగా గింజలులెక్కించిఎకరాకు6పుట్ల 2తూముల ఆశించాడు.

వాడాడు-శ్రీ నేదురుమల్లి కాలకృష్ణారెడ్డికి అదేవరి అదే అదనులో ఎకరాకు 4 పుట్ల 5 తూముల వంతున పండిందట.

దసరా, రంజాన్ పండుగలను
సంబరంగా జరుపుకోండి!

అందచందాల గుడ్డలను
అలంకరణ దుస్తులను
అత్యధికంగా అందజేస్తున్న
వస్త్రాలయం

శ్రీ నవీన్ వస్త్రాలయ

ట్రంకురోడ్డు – (ఫోన్ 838) – నెల్లూరు.

పెరీవూల్, పెరికాటన్ కోటింగులు, డ్రాకార్డు 100% పెరిన్, ప్రింటెడ్ షర్టింగులు, 100% పాలియస్టరు చీరలు, వుల్‌వాయల్స్ లక్ష్మి విష్ణు పెరిన్ చీరలు, అమెరికన్ జార్జెటు చీరలు.

పట్టుచీరలు, నేత జరీచీరలు మా ప్రత్యేకత!

ఆత్మకూరు ఎం.ఎల్.ఎ. 225 ఎకరాల సాగుభూమి పేదవారికర్పించాడు!

ఆత్మకూరు శాసనసభ్యుడు శ్రీ కంచర్ల శ్రీహరినాయుడు 225 ఎకరాల సాగు భూమిని పేదలకర్పించాడు. స్వచ్ఛందంగా, నేరుగా పేదవారికర్పించాడు; ఆవిధంగా యివ్వడానికి ఎవ్వరికీ మనసొప్పదుగదా! వచ్చిమిగిలి మిందివున్న భూమిని వ్యవసాయానికి స్వాధీనం చేయగా, ఆ భూమిని 10 తేదీ సహకార వ్యవసాయక్షేత్రం ద్వారా పేదవారికి దత్తం చేయడం జరిగింది.

జిల్లావార్తలు

ఈసభ శ్రీహరినాయుడుగారి స్వగ్రామం నారంపేటలో జరిగింది. మంత్రి శ్రీ మహేంద్రనాథ్, కలెక్టరు శ్రీ అర్జునరావు, ఎం. ఎల్. సి. శ్రీ ఆనం సంజీవరెడ్డి, ఎం. పి. లు – ఎస్. జనార్దనరెడ్డి, పి కామాక్షయ్య స్వగ్రామానికా పాల్గొన్నారు. అదొక 'మిని' సభ; 225 ఎకరాలకు 225 మంద్రైనా పాల్గొన్నారో శేషమరి!

వ్యధాని ఇందిరాగాంధీ ఇరవైసూత్రాల పథకంవల్ల మీకీవిధంగా భూమి సంక్రమిస్తున్నది. మీరు కష్టించి పనిచేయాలి; ఈ భూమిని సద్వినియోగపరచుకొని పైకిరావాలి – అని భూదాత శ్రీ శ్రీహరినాయుడు భూగ్రహీతలకు హితవుచెప్పాడు. ఇందిరాగాంధీమీద గురుత్వం వుంచండి అని శ్రీ సంజీవరెడ్డి పేదలను కోరారు. జిల్లాలో యింత ఎక్కువ భూమి యిచ్చిన దాతగా (స్వర్గీయు నెల్లూరు వెంకటరెడ్డి భూమి 6 వేల ఎకరాలు [ప్రభుత్వానికి స్వాధీనమైంది మంత్రిగారికితెలిపినట్లులేదు) శ్రీ శ్రీహరినాయుడ్ని మంత్రి అభినందించారు. ఎం. పి. శ్రీ కామాక్షయ్యకూడా మాట్లాడారు.

కలెక్టరు శ్రీ అర్జునరావు హరిజనాది బలహీనవర్గాలవారిని మన్నించినట్లు కాస్త

—కొరవ 11 వ పేజీలో

నెల్లూరు నలుచెరగుల్లో

విమర్శకుడు

సంస్మరణ

శ్రీ నలమోతు చెంచురామానాయుడు మనలను వీడిపోయి అప్పుడే సంవత్సరమైంది (ప్రథమ వర్ధంతి 9 తేది) నీతికి, నిజాయితీకి, ఋజువర్తనకు, నిష్కళంక, నిర్మల రాజకీయాలకు, సహృదయతకు, ప్రేమాభిమానాలతోకూడిన సత్సంబంధానికి వ్యక్తిరూపం నాయుడుగారు. నెల్లూరు మరచిపోరాని పెద్దమనిషి ఆయన. కాని నెల్లూరు ఆయన్ను విస్మరించింది; సంవత్సరమైనా ఒక చిన్న స్మృతిచిహ్నం, కనీసం ఒక సాదారూపపటమైనా మనం వీర్పరచలేకపోయాము. నెల్లూరీయులు ఇంత విశ్వాసంలేనివారనిపించుకోవాల్నా?

నాయుడుగారు ఆదరంతో పెదవి కదల్చకుండా పలకరించినట్లే వుంది. మూతి విప్పకుండా మందస్మితం చేసినట్లేవుంది. కనపడనికోపంతో కసిరికొట్టినట్లేవుంది చెప్పేది నిరాఘ్రానంలో మౌనంగా ఆలకిస్తున్నట్లేవుంది ధోవతి చెరగుచేత పట్టుకొని, మడతవిప్పని ఖద్దరు కండువా, రంగుగీసల కాలర్‌షర్టుతో వంగి అడుగు వేస్తున్నట్లేవుంది. ఆయన సజీవమూర్తి కండ్లకు కట్టినట్లేవుంది. ప్రథమ వర్ధంతి సందర్భంలో ఆ పుణ్యమూర్తికివే మా గౌరవాంజలి.

మంత్రి

నా. షిప్ సంక్షేమ మంత్రి శ్రీ బాట్టం శ్రీరామమూర్తి 18 తేది వస్తారని, టౌన్ హాల్లో గవర్నమెంటు కాలేజి టీచర్స్ అసోసియేషన్ సదస్సులో పాల్గొంటారని అనధికార వర్తమానం.

డాక్టరేట్లు

ఈ వారం యిద్దరు లెక్చరర్లు డాక్టర్లయ్యారు వి. ఆర్. కాలేజి ఫిలాసఫీ లెక్చరరు శ్రీ డి కృష్ణారెడ్డి 'వేమన–శంకరుడు' అనే అంశంమీద, వారి వేదాంత తత్వాన్ని తులనాత్మకంగా పరిశోధించి, ఎస్. వి. యూనివర్సిటీ పిహెచ్. డి. పొందాడు. పాపం, కృష్ణారెడ్డికి పదేళ్ళ తపస్సు!

కావలి జవహర్‌భారతి బాటనీ లెక్చరరు శ్రీ ఎన్ ఎస్. ఆర్. కృష్ణారావు 'వరిబైట్ తెగులు' మీద పరిశోధనచేసి, ఎస్ వి. యూనివర్సిటీ డాక్టరేట్ పొందాడు. ఈ ఇద్దరు డాక్టర్లకు మా అభినందనలు.

ఎందరెన్ని డాక్టరేట్లు తెచ్చుకుని ఏం ప్రయోజన ? అవి బీరువాల్లో భద్రంగా మూల్గుతుండడంతప్ప, ప్రచురణకు నోచుకొని పదిమందికి అందుబాటయ్యే అవకాశం లేదుకదా మన విశ్వవిద్యాలయాల్లో!

జి. ప. బదలీలు

టీచర్ల బదలీలు సామూహికంగా జరిగాయి రూల్సుప్రకారం జరిగివుంటాయి అందులో అనుమానంలేదు కాని సంవత్సరంమధ్యలో జరిగినందువల్ల కొందరికి అసౌకర్యము, యిబ్బంది ఏర్పడుతుంది. అక్రమ. టీచరు విషయంలో సానుభూతితో వ్యవహరించగలరని ఆశిస్తాము.

అదనపుశిస్తు చెరువులు

అదనపుశిస్తు విధించుటకు ప్రభుత్వం జిల్లాలో మొత్తం 87 చెరువులను ఆగస్టు గజిట్‌లో ప్రకటించింది. పీటీ క్రింద మాగాణికి సంవత్సరంలో కొద్దిమాసాలు పాదవల సౌకర్యం కలుంటే 30 రోజులలోపల అప్పీల్ చేసుకోవచ్చు. వివరాలు జిల్లా అగ్రికల్చరిస్ట్స్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ దువ్వూరు చంద్రశేఖరరెడ్డివల్ల తెలిసికోవచ్చు.

గజిట్‌లో ప్రకటించబడిన చెరువులు సూళ్ళూరుపేట తాలూకా 15, కావలితాలూకా 33, ఆత్మకూరుతాలూకా 10, ఉదయగిరి తాలూకా 1, రాపూరుతాలూకా 3, గూడూరు తాలూకా 16, వెంకటగిరితాలూకా 5, నెల్లూరుతాలూకాలో 5 వున్నాయి.

చెరువులపేర్లు మరువారం. ఆప్పీలుకు వ్యవధిలేదు. త్వరపడండి!

మైకాగని మరణం

8 తేది వెంకటగిరి జాగారి కళ్యాణరామ మైకాగనిలో ప్రేలుడు ప్రమాదంలో చిక్కుకొని బ్లాస్టరు బుడుగు రమణయ్య (45) ప్రాణాలు కోల్పోయాడు. తీవ్రమైన గాయాలకు గురియైన ఫోర్‌మెన్ సుబ్రహ్మణ్యం నెల్లూరు పెద్దాసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మైన్స్ సేఫ్టీ డిప్యూటీ డైరెక్టరు శ్రీ ఎన్ ఎస్. పాడి ఈ ప్రమాదాన్నిగూర్చి విచారిస్తున్నాడట

డ్యూటీలో దుర్మరణంపాలైన ఆ కార్మికుని కుటుంబానికి రాజాగారు ఉదారంగా సహాయం చేసివుంటారనుకుంటాము.

విచిత్రమైన జేబు దోపిడులు!

నెల్లూరులో ఇటీవల విచిత్రమైన పద్ధతిలో జేబు నిలువుదోపిడ్లు జరుగుతున్నవంటున్నారు ఇరానీలగ్యాంగి ఒకటుందట; ఇవి వాళ్లు సాగిస్తున్నారని అనుమానం.

సోమారెడ్డి వెంకరెడ్డి, డాక్టర్ ప్రభాకరరెడ్డి 8 తేది పీపుల్స్ పాలిక్లినిక్‌కు వస్తూ, గేటు వేసివున్నందున విజయమహల్ లెవెల్‌క్రాసింగుకు తూర్పుగా నిలబడివుండినారట ఇద్దరువ్యక్తులు సైకిళ్లలో వచ్చి, ఖాదీభాండారు ఎక్కడుంది అని అడుగుతూ, వెంకురెడ్డి జేబులోవుండిన రు1250లు తస్కరించి, చల్లగ దాటుకున్నారట ఈవిధమైన దొంగతనాలు టవున్లో ఐదారు జరిగినట్లు చెప్తున్నారు. కొత్తసి ఐ కర్తవ్యనిష్ఠ గా వున్నాడు; ఈ గ్యాంగును పట్టివేయగలరని ఆశిస్తాము.

10 తరగతిలో ఫస్టు

మొన్నమార్చిలో జరిగిన 10 తరగతి పబ్లిక్ పరీక్షల్లో గూడూరు జి. వ. హైస్కూలు విద్యార్థి వి శ్రీనివాసమూర్తి జిల్లాకు ప్రథముడుగా ఉత్తీర్ణుడయ్యాడు–460 మార్కులు సంపాదించాడు

10 తరగతి పరీక్షల్లో కోవూరు తాలూకా రామలింగాపురం జి వ హైస్కూలుకు మంచిఫలితాలు వచ్చింది; జిల్లాకు ప్రథమస్థానం పొందింది.

ఆ విద్యార్థికి బంగారుపతకం, ఆ స్కూలుకు రోలింగ్‌షీల్డు ఇవ్వబడింది.

నెల్లూరులో ఏడేళ్ల పసిపాప మానభంగం!

మనుషులు మరీ యింత పశువులైపోతున్నారేమి? వాళ్లలో మానవత్వానికి బదులు దానవత్వం యింతగా చోటు చేసుకుంటున్నదేమి? ఏమి విపరీతకాలం, విపరీత బుద్ధులు!

మానభంగాలనేవి ఈనాడు కొత్తగా వచ్చినవికావు సహజంగా సృష్టితోనే వచ్చివుంటాయి. దానికీ ఒక తోడు, సమయము సందర్భము అనేవైనా వుండాలి. కాని యిప్పుడు అదేమిలేదు; గామత్వన్ని తీర్చుకోడానికి పశువులుగా ప్రవర్తిస్తున్నారు. అప్పుడప్పుడు చదువుతున్నారు; రెండువారాలక్రితంకూడా ఒక మానభంగం కథ చదివారు. ఆలగానిపాడులో ఆరవై ఏళ్ళ అవ్వను ఇరవైఏళ్ళ పశువు చెరచిన ఘోరోదంతం విన్నారు. ఇది దానికి పూర్తిగా భిన్నమైంది, మరీ అమానుషమైంది, అటవికమైంది, సభ్యతా ప్రపంచం జుగుప్సతో నివ్వెరపోవలసినది–

రంగనాయకులపేటలో శ్రీరాం థియేటర్ ఎదురు వువ్వరపాళెం సందులో మాచూరు శేషయ్య అనే పాలిటెక్నిక్ అటెండర్ కాపురముంటున్నాడు ఆయన కూ శేషమ్మ అనే ఏడేళ్ళ కుమార్తె, వాళ్ళ ప్రక్కనే ధనమ్మ అనే టీచరువుంది ఆమెకు అక్కడ్నాస్ పెంకల్ హస్టల్ దర్రునైనర్ని ర్వాహాకుడిగానుపున్న పదహారేళ్ళ సుపుతుడున్నాడు–పేరు రమేష్ 13 తేది మధ్యాహ్నం 1-30 సమయంలో శేషమ్మ కొర్కవగైరాలు వంటలో దాయాలాడుకొంటుండినారట ధనమ్మ ఇంట్లో ఎవ్వరూ లేరు రమేష్ ఎల్లా తీసుకపోయాడో ఏడేళ్ళబాలిక శేషమ్మను తన యింట్లోకి తీసుకపోయి, తలుపు బిగించి. చెరచి అంతులేకుండా వెళ్ళిపోయాడట ఆ బాలిక కేకలు పెట్టుకుంటూ ఇంటికి వచ్చి ఈ దుకంతాన్నిగూర్చి చెప్పింది పోలీసుకు రిపోర్టు చేశారు. రమేష్‌ను పోలీస్ అరెస్టు చేసింది. అబ్బాయి జైల్లో, అమ్మాయి ఆస్పత్రిలో వున్నారు. అమ్మాయి కోలుకుంటున్నదట.

ఈ సంఘటననుగూర్చి వింటేనే వొళ్ళు జలదరిస్తుంది గదా!

రోడ్లకు గోతులు

భూగర్భ మురుగునీటి పథకానికి ఒకసారి రోడ్లు నాశనమయ్యాయి; నాగేశ్వరరావుగారిపుణ్యాన బాగుపడ్డాయి. ఇప్పుడు మళ్ళీ ఎలక్ట్రిసిటీ వారి కనెక్షన్లు; వీధులన్నీ గోతులే! రామమూర్తినగర్‌లో చూడండి, రాకపోకలకే అసాధ్యంగా తయారుచేశారు. రోడ్డు త్రవ్వితే మళ్ళీ చదరంగా పూడ్చి యిబ్బందిలేకుండా చేయాలకాని, ఈ అలంకార నిర్లక్ష్యత ఏమిటి? కె. వి. ఆర్. శేషురెడ్డి తమ బస్సులబాధ చూడలేక ఆగోతులు స్వంతఖర్చుతో పూడ్చిందాడట.

మురుగుకాల్వలు శుభ్రం చేయడంలేదు; సైడుకాల్వల ప్రక్కన తీసివేయబడిన మురికి గుట్టలు తొలగించబడడంలేదు. లైట్లలో చాలభాగం వెలగడంలేదు. యడవారివీధి వరకట కూడా యోగ్యంగా లేదు; మరీ అధ్వాన్నం. కరణాలవీధి చూడండి– అది రహదారా చెప్పండి?

రామలింగాపురం ప్రాంతంలో కోతులబాధ దుర్భరంగా వుందట. పాములు గోల పెడుతున్నారు.

కమీషనర్‌గారు తన దృష్టికి వచ్చింది నిర్లక్ష్యం చేయరు; వెంటనే చర్య తీసుకుంటారు. ఆ నమ్మకంతోనే వ్రాస్తున్నాము

ఇన్సులిన్ కొరత

మధుమేహం పూర్వం మహారాజుల జబ్బు; ఇప్పుడది మధ్యతరగతివారి వ్యాధి అయింది. ఆరోజా ఈరోజా అని లేకుండా జీవితపర్యంతం చికిత్స సాగవలసినరోగం. అటువంటిది నెల్లూరులో ఇటీవల ఇన్సులిన్ మందుకే కొరత ఏర్పడింది. ఎక్కడా దొరకడంలేదు కారణమేమో తెలియదు ధరా విపరీతంగా పెరిగిపోయింది అత్యవసరమైన వ్యాపారుందికాదు. మందు కొరత లేకుండా చూడవలసిందిగా తగదికారులను కోరుతున్నాము

ఉదయగిరి నేత్రశిబిరం

నెల్లూరు రోటరీక్లబ్ ఆధ్వర్యంలో సెప్టెంబరు 26నుండి అక్టోబరు 3తేదివరకు ఉదయగిరిలో ఉచిత నేత్రశిబిరం జరుగుతుంది. పరీక్షలు, ఆపరేషన్లు చేయబడుతాయి. ఆ వెనుకబడిన ప్రాంత ప్రజలకు మహదవకాశం.

నెల్లూరు బజారు

ధాన్యం మార్కెట్‌లో కొద్దిపాటి చలనం కనపడుతుంది. ఈరోజు ధరలు —

మొలగొలకులు	పుట్టి	రు 850-00
దొంగనెల్లు	,,	630-00
ఐ.ఇ టి.2508	,,	670-00
ఐ ఆర్. 20	,,	780-00
ఐ ఆర్. 8	,,	550-00
సజ్జలు	,,	1100-00
జొన్నలు	,,	1300-00
రాగులు	,,	800-00

జమీన్‌రైతు చందా

సంవత్సరానికి	రు 25-00
6 మాసములకు	రు 13-00

శ్రీ చన్నకేశవస్వామివారి దేవస్థానం, వింజమూరు

వేలం ప్రకటన

వింజమూరు శ్రీ చన్నకేశవస్వామివారి దేవస్థానం తాలూకు యీక్రింది షెడ్యూలు దాఖలా భూములు నివేశనస్థలములు హైదరాబాదు ఎండోమెంట్సు కమీషనరవారి D. Dis. No 7885/76 8 తే 28-7-76 ది గల ఆర్డరు ప్రకారం తే 6-10-76 ది ఉదయం 9 గంటలకు వింజమూరు గ్రామములో చెర్లోతోట అను ప్రదేశముద్ద పబ్లిక్ వేలము వేయబడును.

—వేలం షరతులు—

1) సదరు భూములు, యిండ్లస్థలములను నెల్లూరు ఎండోమెంటు అసిస్టెంటు కమీషనర్‌వారి సమక్షమున వేలం వేయబడును.

2) వేలంపాటలో పాల్గొనదలచినవారు ప్లాటు 1-కి రూ 500 లు డిపాజిటుచేసి పాటపాడవలెయును.

3) హెచ్చుపాటదారు పాటతెగినవెంటనే పాటమొత్తములో 3 వ వంతు రూపాయలు మేనేజింగు ట్రస్టిగారివద్ద చెల్లించి రశీదు పొందవలయును.

4) హెచ్చుపాటదారు కొర్వరూపాయలు పాటతేదీ లగాయతు 15 రోజుల లోగా చెల్లించి రశీదు పొందవలయును.

5) హెచ్చుపాటదారు డబ్బుచెల్లించి రశీదు పొందినవెంటనే తను స్వంత ఖర్చులతో సేల్‌డీడును రిజిష్టరు చేయించుకోవలెయును.

— షెడ్యూలు —

వింజమూరు ఉదయగిరితాలూకా	సర్వే నెం	మెట్ట మాగాణి	విస్తీర్ణం	
	820-10	మాగాణి	య 1-07	కట్టక్రిందిమాగాణి
	798-11	మాగాణి	య 0-23	వసపతోటకయ్య
	989-8	మాగాణి	య 1-13	గడ్డతిరు
	174	మెట్ట	య 8-89	తేగడిచేను
	1586	మెట్ట	య 6-88	యర్రచేను
	795-1	మెట్ట	య 2-28	చెరులోతోట
	795-3	మెట్ట	య 2-47	యిండ్ల స్థలాలు

మొత్తం య 22-45 సెం

గణపం రామానుజులురెడ్డి
మేనేజింగ ట్రస్టి.

శ్రీ చన్నకేశవస్వామివారి దేవస్థానం
వింజమూరు– నెల్లూరు జిల్లా

FOR

Terene Shirtings and Saries

Please Visit your favourite

BOMBAY DYEING

TRUNK ROAD — NELLORE

Phone: 1039.



సంస్కృతాంధ్రోపాధ్యాయ సన్మానసభలో సన్మానితుడు పి. ఎం కృష్ణస్వామి, మాజీప్రిన్సిపాల్ ఉడాలి సుబ్బరాయిశాస్త్రి, డి ఆర్. ఓ-ఆర్. రామచంద్ర, ఎమ్మెల్సీ ఆనం సంజీవరెడ్డి, ఆర్ ఎల్. రెడ్డి, హెడ్మాస్టరు కె వి రమణయ్య.

సభలు - సమావేశాలు

ఆదర్శోపాధ్యాయునికి సన్మానం

రాజకీయంగా అప్పుడప్పుడు ఒక ధోరణి వస్తే ఊరూవాడా ఒక్కటై ఊపిరి తిప్పుకోకుండా సన్మానాలు సత్కారాలు విందులు గిందులు చేసి నానా హడావుడీ చేసేస్తుంటారు. కానీ ఇదే ఏ విద్యార్థో, ఉపాధ్యాయుడో, రచయితో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందినా అనుకునేవారుండరు. ఆ మధ్య నెల్లూరు బాలికలు కుమారి జెట్టి సుమన, కుమారి జెట్టి ఉషారాణి జాతీయస్థాయిలో ఫైన్సులో ప్రథమ బహుమతులు పొందితే ఎవరికీ పట్టలేదు. కడకు వి. ఆర్. కాలేజి సైన్స్‌క్లబ్ వారు కాబోలు శ్రీ సి. పి రావు సారథ్యంలో సన్మాన సభ జరిపారు. అంతే!

సంస్కృతాదర్శోపాధ్యాయుడుగా జాతీయ బహుమతి పొందిన వేదసంస్కృత పాఠశాల పండితుడు శ్రీ పి. ఎం. కృష్ణస్వామిని అభినందన విద్యావారోత్సవాలు కూడా దిమ్మరి దినట్లున్నాయి. పోనీండి; వేదసంస్కృత పాఠశాలవిద్యార్థులు, ఉపాధ్యాయులైనా అయన్ను సన్మానించి, కొరత తీర్చారు. 11 తేది జరిగిన ఆ సన్మానసభను డి ఆర్. ఓ. శ్రీ ఆర్. రామచంద్ర అధ్యక్షించారు; ఆదర్శోపాధ్యాయుడుగా, మంచి బ్యాడ్మింటన్ క్రీడాకారుడుగా కృష్ణస్వామి గారి ప్రతిభను కొనియాడారు నెల్లూరీయులకి ఇంతటి గౌరవం లభించడం నెల్లూరికే గర్వకారణమని శ్రీ ఆనం సంజీవరెడ్డి అభినందించారు. విద్యార్థులనూ బొక్క రూపాయీ, దుశ్శాలువా సన్మానాన్ని శ్రీ ఆరవేల్‌రెడ్డి కృష్ణస్వామి గారికి అందజేశారు.

ఆ వేదికమీదనే వేదసంస్కృత కళాశాల మాజీ ప్రిన్సిపాల్ శ్రీ ఉడాలి సుబ్బరామశాస్త్రికికూడా సన్మానించారు సన్మానితులనుగూర్చి లెక్చరరు శ్రీ కె ఎస్ రామానుజాచార్యులు ఉపన్యసించారు; హెడ్మాస్టరు శ్రీ కె వి రమణయ్య వందనాలు చెల్లించారు

సింహపుర క్రీడాభిరామం

వల్లభరాయుడో శ్రీనాథుడో, లేక ఏ వల్లభాట్టో రామనాథమో 'క్రీడాభిరామం' అనే శృంగార కావ్యం వ్రాసిపెట్టిపోతే, దాన్ని ఒరవడిగా తిసికొని మనకవి శ్రీ జొన్న వెంకటేశ్వరుడు 'సింహపుర క్రీడాభిరామం' వ్రాశాడు. పేరుని క్రీడాభిరామమేగాని ఇందులో క్రీడ గీడ యేమి లేదు; అందులోని పద్యి బూతు వర్ణనలు యిందులో కనబడవు. నెల్లూరు ప్రశస్తి నెల్లూరి గొప్పవారి ప్రశంస ఈ కావ్యానికి యితివృత్తం అందులోని మంచనశర్మ, బిట్టిభసెట్టి యిందులో ముకుందశర్మ.



'సింహపుర క్రీడాభిరామా'వష్కరణ సభలో కావ్యకర్త జొన్న వెంకటేశ్వరుడు, కావ్యస్వామి యద్దవల్లి గోవిందుశెట్టి.

WANTED

Wanted Residential Accommodation for a vegetarian family and a Shop.

Wanted experienced Medical Representatives, Typist cum-clerks either sex and office Boys. Apply in detail with recent passport size Photograph and minimum Salary expected.

Advt. Box No. 243
ZAMIN RYOT
Nellore.

బక్కనశెట్టి అయిదకత నడిపిస్తారు.

ఈ 'సింహపురికావ్యా'న్ని డాక్టర్ జె వాడ గోపాలరెడ్డిగారు 6తేది పొదుపురంగ అన్నదాన సమాజంలో ఆవిష్కరిస్తారు. శ్రీ దీపాల పిచ్చయ్య శాస్త్రి, శ్రీ మోవర్ల రామకృష్ణయ్య, శ్రీ మరుపూరు కోదండ రామరెడ్డి, శ్రీ కె వీరారెడ్డి, షేక్ బాజీవలి కావ్యాన్ని, కావ్యకర్తను సోదాహరణంగా ప్రశంసిస్తూ ప్రసంగించారు. గోపాలరెడ్డి గారుకావ్యాన్ని ఆవిష్కరించడం, సభకు అధ్యక్షించడమేగాదు; వెంకటేశ్వరుడిని నూటపదహార్లతో సత్కరించారుకూడా!

ఈ కావ్యానికి కృతిస్వామి (భర్తకాదు) స్టోనుహౌసుపేట వ్యాపార ప్రముఖుడు శ్రీ యద్దవల్లి గోవిందుశెట్టి-కావ్యాన్ని అంకితం తీసుకొని, వెంకటేశ్వరుణ్ణి సన్మానించారు స్టోనుహౌసుపేట సాహితీ మిత్రమండలివారు వెయ్యినూటపదహార్లతోను, శ్రీ దగ్గిశెట్టి వెంకటరమణయ్య అర్థనూటపదార్లతోను కవిని సన్మానించారు.

సర్వోదయ కాలేజి తొలి పట్టప్రదానోత్సవం

సర్వోదయకాలేజి తొలి పట్టప్రదానోత్సవం 16 తేది ప్రిన్సిపాల్ శ్రీ వి. మాధవరావు అధ్యక్షతన నిరాడంబరంగా. హుందాగా జరిగింది. ఎస్. వి. యూనివర్సిటీ ఫిజిక్స్ ప్రొఫెసరు డాక్టర్ పి. బయరామరెడ్డి పట్టభద్రులకు డిగ్రీలిచ్చారు; ఎస్ వి. యూనివర్సిటీ ఎకనమిక్స్ ప్రొఫెసరు డాక్టర్ డి. ఎల్. నారాయణ స్నాతకోపన్యాసంచేశారు. మొత్తం ముప్పై మందిదాకా డిగ్రీకోర్సులు పాసయ్యారుకాని, గ్రాడ్యుయేషన్ సెరిమొనికొచ్చి చేతులారా డిగ్రీలందుకున్నవారు అరడజనమందే!

ఇప్పుడు స్నాతకోత్సవాల వేడుకలను కాలేజీలకు ట్రాన్స్‌ఫర్ చేసినా, యూనివర్సిటీ కాన్వొకేషన్‌లోని హంగులు, ఆరోభ్స్ గీభ్స్ అన్నీ వుంటాయి. కానీ ఎందువల్లనో అవేవీ లేకుండా సాదాగా జరిగిపోయింది సర్వోదయ స్నాతకోత్సవం. బ్యాండు మేళాలు మాత్రం దండిగా భజాయించేశారు!

డి ఎల్. నారాయణగారు స్నాతకోపన్యాసంలో ఒక మాటన్నారు-మన విద్యావిధానం కేవలం 'లిటరరీ'గా వుంటుందే కాని టెక్నికల్‌గా సాగడంలేదు. ఒకటో తరగతితో ప్రారంభమైన గబ్బెన ఎం. ఎ. దాకా ఎక్కాల్సిందేకాని, ఎక్కడా ఉపాధి కల్పించేట్టుగా వుండడంలేదు. పలురకాలైన కోర్సులులేవు; ఒకేషనల్ కోర్సులు లేవు విద్యార్థులు ఉద్యోగవిజ్ఞాపనలు తున్నారే కాని, ఉద్యోగ సృష్టికర్తలు కాలేకపోతున్నారు-అన్నారు నిజమేకదా?

స్నాతకోత్సవంలోనే పనిలో పనిగా సైన్స్, కామర్స్, ఎకనమిక్స్ అసోసియేషన్లకూడా ప్రారంభోత్సవాలు జరిపించేశారు.

వి. ఆర్. కాలేజి కామర్స్ అసోసియేషన్‌కు 9 తేది సాయంత్రం ప్రొఫెసరు శ్రీమతి జె. రమణ ప్రారంభోత్సవంచేశారు; శ్రీ ఆనం వరదకృష్ణారెడ్డి అధ్యక్షులయ్యారు.

కామర్స్ అసోసియేషనంటూ ప్రారంభం కావడం ఇప్పుడే! అసలు వి. ఆర్. కాలేజిలో అన్ని శాఖలైతే వున్నాయి కాని, దేనికీ అసోసియేషన్లులేవు; సెమినార్లు, సభలూ అసలేలేవు ఎంత దౌర్భాగ్యం!

— —

టూరిస్టు బస్సు

కాంట్రాక్టు పద్ధతిపై
టూరిస్టు బస్ లభించును.

వివరములకు—
యం. నారాయణరెడ్డి,
C/o. K. V. R. Bros
Nellore
ఫోన్ నెం : 224

15% ప్రత్యేక తగ్గింపు

15-9-76 తేది నుండి
5-10-76 తేది వరకు

మా బెడ్‌షీట్లు, దోమతెరలు, బనీన్లు, పంచెలు, చీరలు ప్రత్యేకంగా తగ్గించివేసి

ఎమ్మిగనూరు చేనేత సహకార వస్త్ర విక్రయశాల

ట్రంకురోడ్డు - నెల్లూరు

బహిరంగ వేలం

శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సిల్వర్ ప్యాలెస్

ముత్తుపాలవీధి - నెల్లూరు.

వారి కావున కదురవుంచి కాలపరిమితి గడిచినవస్తువులు విడిపించని పక్షం

పెద్దిశెట్టి వెంకయ్య సన్స్ ఛీ గురవయ్య వరుచూరువారిపేరి, నవాబుపేట-నెల్లూరు 2 వారి కాలాపత్రం నెం 118 రు బిక్రయప్రకారం తే 14-12-74 దీన కదురవుంచిన వుంగరాలు 1 (గోడతోసహా) గాజులు 2, నల్లపూసలుతోసహా గొలుసు 1.

గ్రా. 45-500 లు. రూ 1500 లకు కుదువవుంచినవి.

లోగా సేలంకేటలాగులో వివరించిన కారణాన వేలము జరుగలేదు కావున తే 25-9-76 దీన మండపాల వీధిలో పై వివరించిన అంగడిలో మధ్యాహ్నం 3 గంటలనుండి బహిరంగముగా వేలము జరుపబడును.

కె. వి. రామకృష్ణారావు

ప్రభుత్వము ఆనుమతించిన వేలముదారు
-1/353 వి, సంతపేట - నెల్లూరు - 2.

కోడెదూడ తప్పిపోయినది

తెముడుకాటిరంగు బట్టలకోడె, వరితల, 5 అం. కొమ్ములు, 5 మానల 6 అడ్డేళ్ళ ఎత్తు, తురిగాలు- ఈ గుర్తుగల కోడె షుమారు రూ 1500 వెలగలది 8-7-76 తేదీన ఉదయగిరి కాలూకా, తిక్కవరం సమీపాన మా వీళ్ళలోకి అలగానిపాడు నుంది తోలుకవెళుతుండగా బుద్ధి రెడ్డి పాళెంలో తప్పించుకొనిపోయినది. గోవగా వున్నందున కాడి మరిపినదికాదు. ఆచూకి తెలిపినవారికి రూ 116 బహుమతి యివ్వబడును.

స్వర్ణ వెంకట్రామిరెడ్డి
అలగానిపాడు
కోవూరు కాలూకా
నెల్లూరు ఫోన : 1203

కందుకూరు సబార్డినేటు జడ్జికోర్టులో

I. A. 172/76 O. S 2/72

నన్నసాని పేరమ్మ -పిటిషనరు (వాది)

1) ఉమ్మడిపోలు మాలకొండయ్య
వగయిరాలు -రెస్పాండెంట్లు(ప్రతివాదులు

15. అంగం క్రిష్ణమ్మగారికి వైఫ్ ఆఫ్ రామవులు, పాకెర్లగ్రామం కం. కా.

నిన్ను దావాలో 15 వ ప్రతివాదిగా చేర్చించమని పిటిషనరు పిటిషను దాఖలు చేసియున్నందుకు నీకు నోటీసు ఇమిత్తం తే 27-10-1976 దిన వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు వగలు 10 గంటలకు పైకోర్టువారియెదుట హాజరై ఆక్షేపణలున్నయెడలతెల్పుకోవలెను. లేనియెడల సి పరోక్షమున తీర్మానించబడును

—కె. సత్యనారాయణ
పిటిషనరు అడ్వొకేటు

జీపు వేలం

నెల్లూరు సిల్వర్ జూ లో ఆపరేటివ్ సొసైటీలో బ్యాంకునకు చెందిన ఓల్డ్ జీవ్ ఏ. పి. ఎన్. 2465 తే 9-10-76 దిన ఉదయం 10 గంటలకు బ్యాంకు ఆవరణమునందు వేలం వేయబడును. కొవడల దినవారు రొఇంధరాత్తరు 2000 బ్యాంకునందు చెల్లించి పాడవచ్చును. వేలం షరత్తులు బ్యాంకులో తెలుసుకొనవచ్చును: బ్యాంకు పనివేయు కాలములో సదరు జీపును తనిఖీ చేసుకొనవచ్చును.

యం. వి. కృష్ణారెడ్డి
సెక్రెటరి.

ఇండ్ల స్థలము

వేదాయపాళెం స్టేషనుకు దగ్గరలో ట్రంకురోడ్డు సమీపముగానున్న 60 అంకణముల స్థలము అమ్మబడును

—వివరములకు—
సి సుబ్బరామిరెడ్డి
బంకు
పెద్దాసుపత్రి ఎదురుగా
దర్గామిట్ట - నెల్లూరు-4



అమెరికాకు....

పేదూరు శ్రీ తిక్కవరపు శివకోటారెడ్డి కుమారుడు,

వ్యవసాయ పట్టభద్రుడు

సోమశేఖరరెడ్డి

వున్నత విద్యకై అమెరికాలోని ఎస్టేట్ వర్శిటీయాకు పోయాడు.

వేలం ప్రకటన

వింజమూరు, శ్రీ కాశీవిశ్వేశ్వర స్వామి వారి దేవస్థానం కాలూకా యీ క్రింది షెడ్యూలు దాఖలా తూములు హైదరాబాదు ఎండోమెంటు కమిషనరువారి D. Dis No C1/8035/76-7 తే 28-7-76 ది ఆర్డరు ప్రకారం, తే 6-10-76 ది ఉదయం 9 గంటలకు వింజమూరు గ్రామంలో నెల్లూరు సిస్టెంటు కమిషనరువారి సమక్షమున పబ్లిక్ వేలం చేయబడును.

—షెడ్యూలు—

వింజమూరు-

సర్వేనెం	మెట్ట	విస్తీర్ణం
795/2	,,	0-17
655/2	,,	0-48
804/3	,,	0-28
	మొత్తం	0-93

రాజా నరసింహ్మం
మేనేజింగ్ ట్రస్టీ

అమూల్యమైన ఆకుతోట అమ్మకం

తోట గ్రామంలో హైస్కూలు కు, క్లబ్బుకు అనుకొనియుండు షుమారు 3 ఎకరముల తోట అమ్మబడును. ఏటా 30000 రూపాయల ఆదాయము లేదా రు 30000 మిరపగాని, వంగగాని పండించుకొనవచ్చును. లేకుండిన సినిమాహాళ్ళు, రైసు మిల్లులు, సామిల్లు కట్టుకొనుటకు పనికి వచ్చును.

ధర– రెండులక్షలు మాత్రమే. రూ 200000 లు.

—తోట స్వంతదారులు—

1) Madhusudana Reddy
2) Dr A. C. Mohana Reddy
3) Dr. A. V. Kumara Reddy
4) Dr. A. R. K. Reddy

వివరములకు—

Residence Phone 1670
A. Madhusudana Reddy
W-16, Door No 448/25-A
Ramamurthy Nagar
Nellore-1 (AP)

మార్కాపురం డి. ము. కోర్టులో

ఇ. పి 9/76 ఓ. ఎస్. 215/74

వడ్డమాని సదాశివయ్య –డి. హో.

అత్తులూరి వెంకటసుబ్బయ్య –జె డి.

ఈ నెంబరు డిక్రీకాకి వసూలు చేసుకొనుటకు జెడి స్వాధీనములో వుండే షెడ్యూలు స్థిరాస్తులను తే 6–10–76 ది వుదయాం పై కోర్టుయెదుట వేలం వేయుదురు. సవాలుదారులు సవాలులో పాల్గొనవచ్చును.

—షెడ్యూలు—

ప్రకాశం డిస్ట్రిక్టు, మార్కాపురం సబ్ డి. లో చేరిన గొట్టిపడిపిళలాకా అయ్యంభొట్లవారిపల్లె యిలాకా పొలంలో–

సర్వేనెం 848/1, మెట్టు, పాడుదల పుంజి విస్తీర్ణం యి 1–24 టు శిస్తు 0-86 యం. వి రూ 200, అమీనా వ్యాల్యు రూ 8,000 లు.

సర్వేనెం 848/2, పాడుదల పుంజి, విస్తీర్ణం యి 0–17 టు; శిస్తు రు 0–12, యం. వి. రు 17, అమీనావాల్యు రు 700

సర్వేనెం 848/4, పాడుదల పుంజి విస్తీర్ణం యి 1–12 టు, శిస్తు రు 0-85, యం వి. రు 200, అమీనా వ్యాల్యు రు 6000 లు

సర్వేనెం 849/2, పాడుదల పుంజి, విస్తీర్ణం యి 1-34 టు, శిస్తు రు 0-98, యం. వి. రు 200, అమీనా వ్యాల్యు రూ 8,000 లు.

నేరెళ్ళతోట పూర్తి.

సర్వేనెం 878 పూర్తి. పుంజి విస్తీర్ణం యి 7-41 టు, శిస్తు రు 5-51, యం. వి రు 300, అమీనా వ్యాల్యు రు 7,000 లు.

—రాళ్ళభండి నరసింహశాస్త్రి, డిక్రీహోల్డరు అడ్వకేటు

నెల్లూరు డి. ము. కోర్టులో

O. S. No 219/76

సామంతు సుబ్బారెడ్డి –వాది

నెల్లూరు రామచంద్రయ్యనాయుడు –ప్రతివాది

ప్రతివాదికి నోటీసు–

వాది సీమీద ప్రామిసరీ నోటును బట్టి రూ 8737-51 లకు దావాచేసివున్నాడు. సదరు దావా నీకు నోటీసు నిమిత్తం తే 21–9–1976 దికి వాయిదా వేయబడివున్నది. మీరు ఆ దినం కోర్టుకు హాజరు కానియెడల దావా మీ పరోక్షమున విమర్శించి తీర్మానించబడును.

— గునుపాటి ఆదిశేషారెడ్డి, వాదితరపు అడ్వకేటు

శివారెడ్డి పద్యాలు

ట్రైనింగు సీట్లు

ట్రైనింగుసీట్ల కోసము
నానాఅగచాట్లు, యెగుడాయకుతే య
ద్దానికి బాధ్యులు, అడిగే
దానికి దిక్కెవరు? కదలదారంటారూ!

ఉద్ధరింతబల్ల, వుద్యోగలివబల్ల,
సాదమేసి మమ్ము సాకబల్ల
సావకాశమిడు చదువుకోవాలంటె
ప్రాణమిసగిపోద్ది పాడుకాల్పు!

పెంచండి సీట్లు దీంతో
మందకపొయ్యేదిలేదు మునగవుకొంపల్
మ టీసెడ్డా అలో
దించే అధికార్లులేరు సెప్తేవినరూ.

హరిజనులకు, గిరిజనులకు
సరిపోతే వున్నసీట్లు సగముకుపైగా
దొరలారా! తక్కినోరిని
తరమాల్సొందేనబయట తలగొరిగేసేసి?

అందరు కోటీశ్వరులా?
అందరు మహరాజబిడ్డ? అగ్రకులాల్లో
యెందరులేరు దరిద్రులు,
ఏందీపద్ధతులు? ప్రతిది యెగుడూదిగుడూ!

జాతివివక్షత ఎంతో
పాతకమని చాటుతారు, పైనయ్యేందీ
చేతకు మాటకు లేదా!
లోతుకు దిగదాక కన్నులొట్టబోద్దిరా!

పేదసాదలైతె పెట్టండి హాస్టల్సు,
వదవులిండి వార్ని పైకితేండి!
తక్కినోళ్లో తారతమ్యాలు పాటిస్తె
అగిపోద్ది ప్రగతి అభ్యుదయము!

మావో

చైనాఎన్నడిలోట్ల ప్ర
జానీకము ప్రభువె, దండశాసనుడగు మావో నేడులేడు మృత్యుము
జానికి యెకయాయె ఏదొ కలకలమాయే!

మావో పేరజెప్తె మందేంది, రష్యాకు
అమెరికాకె అంత అమితభయము,
ఘోరమృత్యువునకు మారొడ్డె మొనగాడు
యీయుగంలో యిప్పుడెవడులేడు!

ఉన్నమాట (శివపేటికారవ)

వంపే ఓటనమాత్రం అవిధంగా భావించలేదు. ఇతర దేశాలతో పోల్చితే మనపార్లమెంటు సభ్యులు పొందుతున్న సౌకర్యాలు, అనుభవిస్తున్న సుఖాలు తక్కువే కావచ్చు; మనదేశ పరిస్థితిని, ప్రజల పరిస్థితిని దృష్టిలోవుంచుకుంటేమాత్రం తక్కువని చెప్పలేము. దేన్నైనా దేశము, ప్రజల స్థితిగతులకొలమానందేగదా చూడవలసింది?

పార్లమెంటు సభ్యులకు పెన్షను అసలు అవసరమా? ఐదేళ్ళ సభ్యత్వానికే పెన్షన్ వుచితమా? పార్లమెంటుకు ఎన్నికయ్యేవాళ్ళు చిన్నవాళ్ళుకాదు, దరిద్రులూకాదు. ఈరోజుల్లో పార్లమెంటుకు ఎన్నికకావాలంటే కనీసం లక్షరూపాయలైనాకావాలి. కొబ్బరు సీట్లనుండి ఎన్నికయ్యేవాళ్లుకూడా ఈమాత్రం ఖర్చుపెట్టక తప్పదు. లక్షరూపాయలున్నవాడే పోటీ చేస్తున్నాడంటే, ఏవిధంగానైనా భరించగలిగినవాడే పోటీకి సిద్ధంకావాలి పార్లమెంటు సభ్యత్వం లకారం పలికించగలవాడికే సాధ్యంకాని,అందరికీకాదు అధికార పార్లమెంటు సభ్యుల్లో కూటికిలేనివారు అత్యల్పం; కలిగినవారే ఎక్కువ. అందువల్ల పెన్షనుకు పార్లమెంటు సభ్యత్వమే అర్హత అనడం వుచితంకాదు కోటీశ్వరులకు కూడా ప్రభుత్వం భరణం చెల్లించడం హేళనగా వుంటుంది

కమ్యూనిస్టు తదితర కొంతమంది సభ్యులు ఈ పెన్షన్ పథకాన్ని వ్యతిరేకించారు స్వాతంత్ర్య యోధులకు నెలకు రూ. 200 లు యిస్తూ, పార్లమెంటు సభ్యులు రూ 500 ల వరకు పెన్షన్ తీసుకోవడం భావ్యంకాదని కమ్యూనిస్టు సభ్యులు వెలిబుచ్చారు. పెన్షన్ వద్దని మాత్రం వారనలేదు. నిజమైన దేశం కోసం యిడుములుపడి, సర్వత్యాగాలు చేసిన మహనీయులకు స్వల్పమొత్తం యిచ్చి, పదవికోసం పలపాట్లుపడి వచ్చినవారికి పెద్దమొత్తం ఇవ్వడం న్యాయంకాదు రాజకీయ బాధితుల పెన్షన్ విషయంలో మాత్రం న్యాయసూత్రం ఎక్కడ పాటించబడింది? ఆరునెలల, మూడునెలల జైలుశిక్షనే అర్హతగాపరిగణించారుకాని, జైలుకు పోకుండా, పోయే అవకాశం లేకుండా తన సర్వస్వాన్ని దేశ స్వాతంత్ర్యాని కర్పించిన వారి గతిని గమనించలేదుగదా? స్వాతంత్ర్యోద్యమంలో చేరి చదువులకు స్వస్తిచెప్పి, జీవితాన్ని అంధకారం చేసుకున్నవారున్నారు. భవిష్యత్తును లక్ష్యపెట్టక ముందువెనుకలు చూడకుండా యావదాస్తిని అర్పించుకొని స్వతంత్ర భారతంలో యాచకులైన యోధులున్నారు ఉద్యోగాలు సద్యోగాలకు తిలోదకాలిచ్చి నిరాధారులై వశ్చాత్తాపపడినవారున్నారు. ఇటువంటి వారికి ఎందరికి పెన్షన్ లభించిదో నందేహమే అదికాక కేవలం ప్రభుత్వ పెన్షన్ మీద జీవనం గడపవలసినవారికి తక్కువ మొత్తాలు; మంచి స్థితిగలిగి, పెన్షనే అవసరంలేనివారికి ఎక్కువమొత్తాలు మంజూరు చేయడం జరిగింది. స్థితి, అవసరాన్నిబట్టి కాకుండా, గుడ్డిగా జైలుశిక్ష అర్హతను పాటించడం జరిగింది. కమ్యూనిస్టుసభ్యులు వెలిబుచ్చినట్లు, పార్లమెంటు సభ్యులకంటె స్వాతంత్ర్యయోధులను తక్కువగాచూస్తే లోకం ఏమంటుంది?

రాష్ట్ర శాసనసభ్యులుకూడా ఇటువంటి పెన్షనులు వుచ్చుకోవాలనుకోరా? అనుకుంటే అది వారిచేతిలోని పనేగదా! సభ్యులకు తమ నియోజకవర్గాల్లో తిరగడానికి ప్రజల స్థితిగతులు విచారించడానికి అలవెన్సులు, బస్సు రైలు వుచిత ప్రయాణ సౌకర్యాలు కల్పించడం జరిగింది. ఎంతమంది శాసనసభ్యులు ఈ ప్రత్యేక సౌకర్యాలను ప్రజాసేవకు వినియోగిస్తున్నారని ఎవరైనా ప్రశ్నిస్తే, ఏమని సమాధానం చెప్పగలం? శాసనకర్తలతోటి వార్తాకర్తలు (పాత్రికేయులు) కూడా బస్సులకు రైళ్లకి టిక్కెట్లు సంపాదించుకున్నారు. టిక్కెట్లు పొందినవారిలో స్వంతపనులకు తప్ప ఎంతమంది వార్తాసేకరణకు వాటిని వుపయోగిస్తున్నారు?

ఈవిధంగా నిలదీసి అడిగితే నిష్ఠురంగానే వుంటుంది. పార్లమెంటుసభ్యులు పెద్దవారు; రాజ్యాంగాన్నే మార్పుచేయగల అధికారంగలవారు పెన్షన్‌వంటి స్వల్ప విషయంలోని వుచితానుచితాలను వారు గమనించలేకుండాపోతారా? అందువల్ల ఆ సమస్యను వారి యింగితానికే వదలిపెడదాం!

— —

ఎర్రదళము యీడికేనాడు గొరగాడు
యి పికమ్మగారు ఇదొక్కరైతు
అంతరించిరాక ఆశాస్త్రబొయ్యాక
ఆహితులిహితు రెవరు? అందరొకటె.

నెరదాత అల్లూరు

అతి దయార్ద్రహృదయు డాల్లూరు రాంరెడ్డి
నిష్కలాంటిమనిషి, నిండుకుండ
దాత తృటిలో స్వర్గధామమ్ము కేరాడు
వన్నెలిందినాడు ప్రకృతివాడిలో!

నింగివెగయునాక నిచ్చెన్లు వేశాడు,
వుత్తరించినాడు వుదధులెల్ల
మరణవ్యాధిహన్న మందేది గనిపెట్ట
యింతవరకు యెవరికంగబట్ట!

పుటపర్తి సాయి

బాధగుంది సాయిబాబాను గురించి
వార్త పత్రికల్లో వచ్చె మ్యాను
చదువుకొంటి, దీన సాధించేదేముంది?
వల్లకాడుమిట్ట పరికికట్ల!

మానవులందరు దైవస
మానులె దేవుళ్ళె, మనమునూత్రమము రామా
జ్ఞానముగల్గిన, వారన
మానిమనకిముందు ముక్తిమార్గముగదరా!

గూడూరు మత్స్యశాఖాధికారి

బొచ్చెలేవ దాగభోగట్ట, కొర్మేను,
మలుగు, మూస దాని మంచిపెక్క
దింది కటిక జెటికి బిండుగాబిందావు
మళ్ళి కలసుకుంటు మాధవరెడ్డి!

సత్యసాయిబాబా (శివపేటికారవ)

ఏమ్మట ఉత్తర వియత్నాంలో హూ-చి-మిన్, ఉత్తరకొరియాలో కిమ్-ఇల్-సుంగ్, యుగోస్లావియాలో మార్షల్ టిటో, రుమేనియాలో కాసెస్కూ తమ దేశప్రజల విమోచన సంగ్రామాలకు నాయకులై, ఆ సంగ్రామాలు విజయం పొందిన తర్వాత మహానాయకులై వర్ధిల్లినారు.

అట్టి మహానాయకులలో మేటి చైనా ప్రజను ఎర్రటి రాజ్యంలోకి నడిపించిన మావో మహాశయుడు డిసెంబర్ 26 తేదీన 83 ఏండ్ల వయస్సు వచ్చేది. ఈ లోగానే ఆయన కాలధర్మం చెందినారు.

ఆయన విగతజీవులు కాకమునుపే మనతో పునః స్నేహానికై పెట్టిన పరపతి చిరకాలం నిల్చివుండుగాక! మనదేశానికి వచ్చిన చైనా రాయబారి వాంగ్‌కులే అందుకు సాక్ష్యం.

ఐతే, ఒక్కవిషయంలో జాగ్రత్తగా వుండవలెను మన దివాన్ మంగోలియా పర్యటించినప్పుడు ఆయనను సత్కరించిన వేదికపై అసీమ ముఖ్యుడు చైనా మీద ఆక్షేపణ వాక్యాలను వెల్లడించినాడు. ఆ వాక్యాల సారం ఏమనగా ప్రపంచశాంతికి, విభిన్న దేశాల స్నేహశీలానికి రష్యా, ఇండియావంటి సీమలు పాటుపడుతున్నా ఆప్రయత్నంలో చైనావారు కలిసిరావడం లేదు–అని! ఆ వేదికపై అనవలసిన వాక్యాలుకావు, వినవలసిన శబ్దాలుకావు. ఇందులో కావలెనని ఎవరూ ఏమీ చేయలేదు అలవాటుకొలదీ పొరబాటున మంగోలియా ముఖ్యుడు అనివుంటాడు. ఈపాటి నవ్వుడే మనప్రభుత్వం ఆవిషయం అతడి దృష్టికి తెచ్చివుంటుంది. ఇకమీద అట్టి పొరబాట్లు జరగవని మా అభిప్రాయం. ఈ విషయంలో అలీనంగా లేదా ఉభయ సమానలీనంగా మన ప్రభుత్వం తనవైఖరిని తుచతప్పక ప్రదర్శిస్తుందని మా పరిపూర్ణ విశ్వాసం.

* * *

చైనావారి నూతన స్నేహశీలానికి మరొక దృష్టాంతం బాంగ్లాదేశ్‌తో మనకు వచ్చిన పేచీలో వారు బాంగ్లాదేశ్‌కిచ్చిన సలహా.

ఆ సలహాను కేవలం విరోధించకూడదని కాబోలు మన బాంగ్లా బంధువులు ఢిల్లీవచ్చి ఫరాక్కా విషయం చర్చించినారు. అంతవరకే మనకు ఫలితం దక్కింది. చర్చల అనంతరం యథాప్రకారంగా పేచీ పరిష్కారం కాకుండానే బాంగ్లాపతినిధులు స్వదేశానికి తిరిగి వెళ్ళినారు.

ఇక పాకిస్తాన్‌పై మన చైనా బాంధవ్య ప్రభావమెట్లా వుంటుందో? ఒక వారం రోజులపాటు మావో మరణానికి దుఃఖసూచకంగా ప్రదర్శనలు, ప్రక్రియలు జరగవలెనని పాక్ ప్రధాని భుట్టో ఆదేశించాడు అనగా, చైనాతో సంబంధానికి పాకిస్తాన్ ఇప్పటికీ అంత విలువను ఇస్తున్నది. మనతో చైనా పూర్వం స్నేహంగా లేనపుడు పాకిస్తాన్ చైనాతో గొప్ప మైత్రిని సాధించి వుండెను. ఇప్పటికీ ఆ మైత్రి స్థిరంగావుంటే, మనకది అనుకూలమేగదా!

— —

పంచాంగం

వర్షయోగవిచారం

ఉత్తర కార్తెకంటె హస్తకార్తెకే వర్షం కురిసే సావకాశముయున్నది. సెప్టెంబరు 26 తేదిమొదలు అక్టోబరు 9 తేదివరకు హస్తకార్తె. ఈకార్తెలో వర్షకురిసేయోగం.

మహాలయపక్ష నివృత్తి

సెప్టెంబరు 23 తేదితో పితృపక్షము పోవును

సెప్టెంబరు తిథులు

18	శని	నవమి	ఉ.	7–19	గం.వ.
19	ఆది	దశమి	ఉ.	7–36	,,
20	సోమ	ఏకాదశి	ఉ.	7–20	,,
21	మంగళ	ద్వాదశి	ఉ.	6–23	,,
		త్రయోదశి	తె	5–41	,,
22	బుధ	చతుర్దశి	తె	4–01	,,
23	గురు	అమావాస్య	రా.	2–03	,,

మహాలయఅమావాస్య

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి

— —

జరుగుతున్న మహిళాదశాబ్దంలో
మగువలకు మా కానుక
మేనక
బ్రాండ్
బంగారు కవరింగ్
నగలనే వాడండి

రాధ లేడీస్ సెంటర్, చిన్నబజార్, నెల్లూరు.

ఇరుగు పొరుగు రాష్ట్రాలలో కూడా తెలుగు సినిమాను పెంపొందించాలి!

రాష్ట్రపతి స్వర్ణ బహుమతి అందు కొంటున్న కన్నడ చిత్రం 'బొమ్మనదుడి'-చిత్రంతో మదరాసు నగరంలో కన్నడ చిత్రాల ప్రదర్శనకూడా యీ వారంనుంచి ఆరంభం అయింది. ఈ ప్రారంభోత్సవ సభకు కన్నడ పరిశ్రమలోని ముఖ్యులు, కర్నాటక మంత్రి ఒకరు తరలి వచ్చారు.

ఫిలిం ఛేంబర్ అధ్యక్షుడు శ్రీ రాజ గోపాల్ చెట్టియార్ నడిపే 'వెంకట' థియేటర్‌లో యీ కన్నడ చిత్రాల ప్రదర్శనకు ప్రారంభం జరిగింది.

తమిళ సినిమా పరిశ్రమ పూర్తిగా అడుగంటిపోతున్నదన్న ఆవేదన వినిపించే యీ రోజుల్లో వున్నట్టుండి కొత్తగా కన్నడ చిత్రాలకుకూడా కొత్తగా ప్రాచుర్యం లభించటం-ఒకవైపు కన్నడులకు హర్షదాయకమే అయినా, స్థానికులకుమాత్రం కష్టకాలమే అవుతుంది. మదరాసులో యీనాటి వాతావరణం ప్రకారం, అన్ని భాషల చిత్రాలకు యిక్కడ దక్కని ప్రాముఖ్యం లభిస్తున్నది.

ఒకప్పుడు కేవలం మార్నింగ్‌షోల వరకే పరిమితం అయిన తెలుగు చిత్రాల స్థాయి బాగా పెరిగి ప్రస్తుతం సంవత్సరం పొడుగునా కనీసం రెండు థియేటర్లలో తెలుగుచిత్రాలు నిరాటంకంగా ప్రదర్శించే పరిస్థితి వచ్చింది. "శుభం" థియేటర్‌ను కేవలం తెలుగు సినిమాకే ప్రత్యేకంగా కేటాయించిన వెంకటగిరి-బాగారి భాషాభిమానంతోనే తెలుగుసినిమాలకు ఒకస్థాయి, హోదా లభించాయి. దీంతో దాదాపు దజను డిస్ట్రిబ్యూషన్ సంస్థలు కేవలం తెలుగు సినిమాల పంపిణీకై వెలిశాయి.

మదరాసులో బాగా ప్రచారంలో వున్నవి హిందీ చిత్రాలు. ఆ మధ్య నాలుగైదేళ్ళ క్రితం హిందీ వ్యతిరేకోద్యమంలో హిందీ సినిమాల ప్రదర్శన తాత్కాలికంగా నిలిపి వేయబడినా రానురాను హిందీ సినిమాలు కూడా ముమ్మరంగా ప్రదర్శింపబడుతున్నట్లు, బొంబాయి నగరంలోని విడుదలతోపాటే కొన్ని హిందీ చిత్రాలు మదరాసులోకూడా విడుదలకు నోచుకుంటున్నాయంటే, యిది సామాన్యమైన విషయం కాదు. అట్లాగే మలయాళం చిత్రాలకూడా

★★ 'జెమిని' ★★

మద్రాసులో దక్కని స్థానాన్ని పొందాయి. దీంతో మదరాసులో కేవలం తమిళ చిత్రాలకే స్థానం వుంటుందన్న అపోహ తీరిపోయింది. దీనికి కారణాలు ఏవయినా కావచ్చు! రాజకీయాలు కూడా!

, , ,

అసలు ఒకభాషలో సినిమా తయారయిందంటే, అది కేవలం ఆ భాషా రాష్ట్రానికే పరిమితం కావాలని ఎక్కడుంది? ఆభాష మాట్లాడేవారు యితర రాష్ట్రాలలో కూడావున్నా లేకపోయినా, సినిమా అనేది భాషకు అతీతమైన సాధనం కనుక, అన్నిచోట్లా అన్ని భాషల చిత్రాలూ ప్రదర్శించే అవకాశం వుండాలి.

రాజధాని నగరమైన ఢిల్లీకంటె గొప్పది బెంగుళూరు పట్టణం. బెంగుళూరులో దాదాపు అన్ని భాషల చిత్రాలకు ప్రాతినిధ్యం లభిస్తుంది. ఒకదశలో కన్నడ భాషకంటె, ఇతర భాషాచిత్రాలే ముందంజ వేయటంతో కర్నాటక ప్రభుత్వంకూడా హడలెత్తి, ప్రతిథియేటర్‌లోను ఏడాదిలో కనీసం 25 వారాలపాటు కన్నడచిత్రాలు ప్రదర్శించాలని, లేనిపక్షంలో థియేటరు లైసెన్సు రద్దుచెయ్యమని ప్రకటించారు.

మన రాజధానినగరం హైదరాబాదులో అన్నిభాషల చిత్రాలకు తగినంత స్థానం వుంటూనేవున్నది. కాని తెలుగుభాషను తలదన్నేటంతగా యితర చిత్రాలు లేవుగనుక, ప్రభుత్వం యీ వ్యవహారంలో జోక్యం కల్పించుకోవలసిన అవసరం లేకపోయింది.

, , ,

మదరాసులో కన్నడచిత్రాల ప్రదర్శనకు అంకురార్పణ చేసింది ఒకరకంగా కర్నాటక ప్రభుత్వమే! ఇతర రాష్ట్రాలలో కూడా కర్నాటక చిత్రాలకు ఒక మార్కెటును ఏర్పరచాలన్న వుద్దేశంతో యీకృషి జరిగింది!

తెలుగులో మాత్రం యిటువంటి కృషి ఎందుకు జరగకూడదు? తెలుగు సినిమాలకు అవకాశాలు, దానికి తగినంత ప్రేక్షకులు వున్నప్పటికీ, యితర రాష్ట్రాలలో అనుకొన్నంత వుత్తమస్థాయికి తెలుగు చలనచిత్ర పరిశ్రమ వెళ్ళలేదు.

ఫిలిం ఛాంబర్‌ద్వారా తెలుగు చిత్రాలను యితర దేశాలకు అందచేయాలన్న కృషి చేస్తున్న శ్రీ మండలివారి సాంస్కృతిక వ్యవహారాలశాఖ ద్వారానే యిటువంటికృషి కూడా జరిగితే రాష్ట్ర ప్రభుత్వం మరో విజయాన్ని సాధించినట్లవుతుంది!

శోభన్ పాత్రల్లో మార్పు అవసరం!

ఒక్క "సోగ్గాడు" మినహాయింది, గత పదిమాసాల కాలంలో శ్రీ శోభన్‌బాబు చిత్రాలు అనుకున్నంత విజయాన్ని సాధించకపోగా, ఒకటి రెండు "రాజా వెతలో" వంటి చిత్రాలు దారుణంగా దెబ్బతిన్న వాస్తవాన్ని గమనించారా, యిందుకు కారణం ఏమిటి?

శోభన్‌బాబు మనకున్న అందమైన హీరోల్లో ఒకరు. నిజజీవితంలో కూడా, తన జీవితాన్ని ఒకవిధమైన క్రమశిక్షణకు అలవరుస్తూ, దాంతోపాటు తన సినిమా కెరీర్‌కు కూడా ఒక సుశిక్షితమైన రూపాన్ని యిచ్చిన వ్యక్తి శోభన్.

ఒకచిత్రం పొప్పాకనేముందు, దాని కథ మొదలు తదితర అంశాలెన్నింటినో కుణ్ణంగా పరిశీలించి, అందరి శ్రేయస్సు దృష్ట్యా తగుమార్పులు చేసుకుంటూ, సవ్యమైన కృషిగా ఒక చక్కని చిత్రనిర్మాణానికి దోహదకారి అవుతున్నాడు శోభన్.

కాని, యింత కృషి వుండికూడా, యీ మధ్య అతని చిత్రాలు దెబ్బతింటున్నాయంటే దానికి కారణం అతను ధరిస్తున్న పాత్రలే నైజం ప్రజలకు నచ్చక పోవటమే. శోభన్‌పై ప్రజలకువుండే సుమధురమైన రూపం నుంచి అతను ధరించే పాత్రలు ఏమాత్రం దూరమైనా ప్రేక్షకులు అంగీకరించరు.

2076 నాటి తెనుగు కవికి

★★★ "రసిక్"

'తమ్ముడూ, కుశలమేనా?'
ఎవరా ఈ అన్నగారని విస్తుపోతున్నావా?
నాకన్నా వందయేండ్లు చిన్నవాడవు గనుక
తమ్ముడూ అని సంబోధిస్తున్నాను—
నావలెనే కవితాసరస్వతి నారాధిస్తున్నావు కనుక
ఆప్యాయంగా కుశలమడుగుతున్నాను—
నాలాగే తెనుగునుడులకు గుడులు కట్టి పూజిస్తున్నావుగనుక
ప్రేమగా పలకరిస్తున్నాను—
నావలెనే విశ్వశ్రేయస్సునుకోరి కలం చేపట్టేవుకనుక
మనసారా ఆశీర్వదిస్తున్నాను—
నావారసత్వాన్ని కొనసాగిస్తున్నావుకనుక
కృతజ్ఞతలు తెలుపుకొంటున్నాను—

వింటున్నావా, తమ్ముడూ!
ఈనాటి నాతోటి మానవుడు
చంద్రగ్రహంపై చరణముంచినాడు
కుజగ్రహాన్ని పిలిచిజగులోకి దించినాడు
మహావ్యాధులకు మందులన్వేషిస్తున్నాడు
సృష్టిరహస్యాన్ని ఛేదించేందుకు శ్రమిస్తున్నాడు
జీవితాన్ని సుఖసంపన్నం కావించుకుందుకు
అహరహం ఆలమటిస్తున్నాడు.

మరి, నీతోటిమానవుడు
ఏమేమి సాధిస్తున్నాడో నేనెలా ఊహించను?
బహుశా, పాలపుంత కంతుకనుక్కొంటున్నాడో
ఇంటిటినీ ఒకమయసభగా మలచుకుంటున్నాడో
దివిని భువికి దింపనున్నాడో, భువిని దివికి పంపనున్నాడో
నీవే చెప్పాలిమరి
కాని, ఒకేందుకు మాత్రం నేనుండను!
ఏదిఏమైనా, నా సమాజంలోనూ నీ సమాజంలోనూ
ఆకలి, దప్పిక, మృత్యువూ
మానవునికి లొంగలేదు.

ఏమేమి జయించినా మానుగాని మీకుగాని
దక్కక మిగిలిపోయేది ఇంద్రియాలపై విజయం.
నైతిక పతనాన్ని కాలదన్ని సాధించే ధార్మికవిజయం
[illegible]

ఈ నగ్నసత్యాన్ని కవిగా నేను నాతోటివారలకూ
పదేపదే చెబుతూవుంటాను.
నీవూ నావారసుడవేగనుక, అదేసత్యాన్ని నీతోటి ప్రజలకూ
నచ్చచెప్పేందుకు యత్నిస్తూనే వుంటావని నమ్ముతున్నాను.

ఇంతకూ ఈ పెద్దపెద్ద విషయాలిక కట్టిపెట్టి
కాస్త కబుర్లలోకి దిగుదాం.
నీవూ, నీసాటికవులూ
వ్యాస వాల్మీకి కాళిదాసులను పూజిస్తూనే వున్నారుకదూ?
కవిత్రయానికి నమస్కరిస్తూనే వున్నారుకదూ?
పోతన్నను కనులకద్దుకొంటూనే వున్నారుగా?
పెదన్నపై ప్రీతి నెరపుతూనే వున్నారుగా?

మాగురజాడ, విశ్వనాథ, శ్రీశ్రీలను
మక్కువమీర చదువుకొంటూ
మన్నన జూపిస్తూనే వున్నారుకదూ?
చాలు చాలు; ప్రాచీనులమైనమాపై మీకుగల
ఆదరాభిమానాలకు
నాహృదయం పరవశిస్తున్నది,నామేను పులకరిస్తున్నది.

ప్రాతకొత్తల మేలు కలయికతో
మీరు నిర్మిస్తూన్న కావ్యసౌధాల పునాదులు
బలవత్తరంగా మహత్తరంగావుండి
అజరామరమై నిలుస్తాయిలెండి!
ఏదో ఉబుసుపోకకు వ్రాస్తున్నగీతం కాదిది తమ్ముడూ
ఏదో అజ్ఞాతశక్తి ప్రేరణతోనే వ్రాస్తున్నాను దీన్ని.

ఈ పాతకాలపు వదన కవిత
నీకు నవ్వు తెప్పిస్తే హాయిగా నవ్వుకో,
వెగటుపుట్టిస్తే గిరాటు వేయి.
ఓ వందయేండ్లు ముందస్తుగా నీతో కరచాలనం గావిస్తున్నాను
ప్రీతిగా అందుకో చేయి
మీ రమ్య హార్మ్యంలో సంగీతపు సరిగమలలా
సాహిత్యపు ఘుమఘుమలలా నిత్యమూ గుబాళించుగాక!
ఇక, వుండనామరి,
నీకోవందయేండ్లు వెనగ్గా గత శతాబ్దకవులలో ఒకానొకణ్ణిగా
ఇక, వుండనామరి.

మేలురకపు స్టీలు బీరువాలు, స్టీలు ర్యాకులు; స్టీలు పైపు మంచాలు,
U ఫాం సోఫా కం బెడ్స్,
సోఫా సెట్స్ వగైరా మీరుకోరిన విధముగా తయారుచేసి ఇవ్వబడును.

శ్రీ దేవి
ఎంటర్ ప్రైజెస్
శ్రీ దేవి ఏజెన్సీస్
5, రాయాజీవీధి _ నెల్లూరు.

In the Court of the Prl. District Munisiff Rajahmundry.
O. S. No. 737 of 1975

Between—
The Rajahmundry Municipality, Rep. by its commissioner & Spl. Officer, Rajamundry. Plaintiff.
And—
Gherukuri Satyavathi —Defendent.
To. Cherukuri Satyavathi, w/o. Ramasubrahmanyam, Black No. 2. B. Buildings, B. M. G. S. T., Alwar Peta. Madras-18.

Take Notice that the plaintiff filed the above suit for recovery of arrears of Tax due to the plaintiff and the said suit is posted to 20—10—1976 at 11 a. m' to state your objections, if any, failing which the same will be decreed in favour of the Plaintiff.

—K. BUJANGA RAO
Advocate for the Plaintiff

నెల్లూరు అ. డి. ము. కోర్టులో
I. A. 210/76 O. S. 380/66
1. శ్రీఫ్వర్ణసావేగం వగైరా— వాదులు
1. బస్పెట్టి రామచంద్రయ్య వగయిరాలు —ప్రతివాదులు
3 అహ్మద్ బాషా, 7. యండి. ఆసిఫ్ అహ్మద్, 8. యండి. జహీర్ అహ్మద్, 9. దిబార్ ఫాతిమా, 10. నాజీర్ ఫాతిమా

ఈ నెంబరున పిటీషనర్ 37 to 10 ప్రతివాదులమీద ఫైనల్ డిక్రి పిటీషను లో త్రోసివేసినందుకు వారిమీద రెస్టోరుచేసి ఫైనల్‌డిక్రి యివ్వంవవలని పిటీషను దాఖలుచేసినందుకు పై విషయం నోటీసుల పత్రికేషన్ ద్వారా తెలియచేయుటకు గాను తే 11-10-76 దికి వాయిదా వేసియున్నారు. పై తేదీన మీరు కోర్టుకు హాజరయి తమ అక్షేపణలు దాఖలు చేసుకోవలయునని మీకు తెలువవలసినది.

—ఆర్. వి. గోవిందరావు,
వాదుల అడ్వకేటు

కాకినాడ ప్రి. డి. ము. కోర్టులో
O. S. 1215/70 I. A. 659/76
కాకినాడ మున్సిపాల్టి —వాది పిటీషనర్
యిచ్ఛం యిహాలక్ష్మి నారాయణరావు —రెస్పాండెంటు

పై నెంబరు ప్రిలిమినరీ డిక్రీ ంబట్టి ఫైనల్ డిక్రి ప్యాసుచేయువలసని వాది దాఖలుచేసిన పిటీషనరు రెస్పాండెంటుకి నోటీసునిమిత్తం తే14-10-76దికి వాయిదా యున్నది. సదరు తేదికి రెస్పాండెంటు పై కోర్టువారి ఎదుట ఉదయం 11 గంటలకు హాజరయి ఆక్షేపణలున్నయెడల తెలియ పర్చుకోవలెను. లేనియెడల వారి వరోక్షమందు తీర్మానించబడును.

—మంచపల్లి సత్యనారాయణ అడ్వకేటు

టూరిస్టు బస్సు
కె. ఎ. ఆర్. బస్ సర్వీస్
393, దర్గామిట్ట – నెల్లూరు-3
ఫోన్ : 893

మాంచి మంచి కండిషన్‌లోగల టూరిస్టు బస్సు సిద్ధంగావుంది. యాత్రలుచేయువారు వెంటనే మాతో సంప్రదించండి.

కె.ఎ. రామానుజం M.A.,B.L.
393, దర్గామిట్ట – నెల్లూరు-3.

ఇండ్ల ప్లాట్లు
అమ్మబడును

నెల్లూరు, దర్గామిట్ట, కలెక్టరు బంగళాకు దక్షిణం, సి. ఎ. ఎస్. నెం 665/4 గల ప్లాట్లు అమ్మబడును. కొన్నవారికి వెంటనే రిజిష్టరుచేసి వారిపరంచేయబడును. వలయువారు సెప్టెంబరు 29, 30 తేదీలలో సిమ్లా హోటల్‌లో (వి. ఆర్. కాలేజి సమీపము) ఉదయం 9 గంటలనుండి 12 గంటల వరకు ఈ క్రింద సంతకము చేసిన వారితో సంప్రదించవచ్చు

యండి. జహీర్ అహమద్

నెల్లూరు 2 వ అడిషనల్
జిల్లా జడ్జి కోర్టులో
అసలు దావా నెం 107/62
ఇ. పి. నెం 77/76

అరైడు ఎక్స్‌పోర్ట్సు అండ్ ఇంపోర్ట్సు —డిక్రీదారు

వేలూరు సంజీవప్పనాయుడు —బాకీదారు

బాకీదారుని తాలూకు యీ దిగువ మిషనరి, సదరు మిషనరి యున్న తుమ్మలతలపూరుగ్రామంలో S. R. A. L N. మైనువద్ద అమీనావల్ల తే 25-9-76 ది ఉదయం 10 గంటలనుండి వేలము వేయబడును. కొనుగోలుదారులు వెంటనే పూర్తి క్రయ ధనం చెల్లించి స్వాధీనము చేసుకోవలెను.

1) ఎలక్ట్రికల్ ట్రాన్సుఫార్మరు-200 కెవి
2) కంప్రెషరు 175 క్యూబిక్కు అడుగులు మోటారు.
3) బిండ్, మోటార్లు అయిదు వదిహార్సు పవరుగలవి, షుమారు 1000 అడుగులు పైపులైన్లు.

—మేనకూరు ఆదిశేషారెడ్డి, పిటిషనరు అడ్వకేటు

మార్కాపురం డి. ము. కోర్టులో
ఇ పి 134/75 ఓ. ఎస్: 167/69

దండా అల్లూరురెడ్డి —డి. హో.
అల్లంరాజు సుబ్బయ్య —జె. డి.

ఈ నెంబరు డి హో. డిక్రీబాకీ వసూలు చేసుకొనుటకు జె డి. స్వాధీనములోవుండే షెడ్యూలు స్థిరాస్తులను 8-10-76 తేదీన ఉదయం పైకోర్టు ఎదుట వేలంవేయుదురు. సవాలుదారులు సవాలులో పాల్గొనవచ్చును. —. షెడ్యూలు :—

ప్రకాశం డిస్ట్రిక్ట్ మార్కాపురం సబ్ డి. లో చేరిన చింతకుంట్లగ్రామం పొలంలో సర్వే 547 పైకి సర్కారు కిష్తీ రు 1-40 షరుబువారిచేను కిస్తు రు 1-00 హద్దులు: [తూ] బత్తుల రోశయ్యభూమి [ద] బంజరు కయ్యలు [ప] అల్లంరాజు నాగయ్యభూమి [ఉ] బత్తుల కొండన్నభూమి.
మార్కెటు వ్యాల్యు రు. 150 లు.

—రాళ్ళబండి నరసింహశాస్త్రి, అడ్వకేటు.

జౌలిన్ లోషన్
గజ్జి తామరకు పేటెంటు మందు
అన్ని షాపులలోను దొరకును
ORIENTAL CHEMICAL WORKS
RAO (INDORE)

నాగార్జున విశ్వవిద్యాలయం

(4వ పేజీకొరవ)

ప్రభువైన యజ్ఞశ్రీ శాతకర్ణి ఆదరణ లభించింది. అందుచేత నూతన విశ్వవిద్యాలయాన్ని ఈ ప్రాంతంలో నెలకొల్పడం, దీనికి విశ్వవిఖ్యాత విద్యార్థి అయిన నాగార్జునుని పేరుపెట్టడం ఎంతైనా సముచితంగావున్నది.

1956 నాటికి రాష్ట్రంలో 55 డిగ్రీ కళాశాలలు మాత్రమే వుండేవి. వాటిలో 46 వేల మంది విద్యార్థులు చదువుతుండేవారు. ఈనాడు ఈ కళాశాలల సంఖ్య 225 వరకు పెరిగింది. అదేవిధంగా విద్యార్థుల సంఖ్య ఇంచుమించు 75 వేల వరకు పెరిగింది. ఈనాడు మన రాష్ట్రంలోని డిగ్రీ కళాశాలల్లో దాదాపు 9 వేల మంది అధ్యాపకులు పనిచేస్తున్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయ ప్రాంతంలో ఉన్నతవిద్య చాలా పెరిగినందువల్ల విద్యా సంబంధమైన పర్యవేక్షణ, ఉన్నత విద్యకు తగిన సౌకర్యాల ఏర్పాటు విషయంలో విశ్వవిద్యాలయం వహించవలసిన బాధ్యతలు ఇనుమడించాయి. విశ్వవిద్యాలయంపై వున్న ఈ విపరీత భారాన్ని తగ్గించడం కోసం మరొక విశ్వవిద్యాలయం ఏర్పాటుచేయడం అవసరమయింది. కోస్తా, ఆంధ్రప్రాంతంలో రెండవ విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పేందుకు గుంటూరుకంటే ఎక్కువ అర్హమైనతావు మరొకటిలేదు మొదట భారత ప్రభుత్వం అనుబంధపు ఏర్పాటు లేని పద్ధతిలో పనిచేసే విశ్వవిద్యాలయం పట్ల సుముఖత చూపింది. అయితే రాష్ట్ర ప్రభుత్వం పదేపదే కోరినందువల్ల అనుబంధపు ఏర్పాటున్న విశ్వవిద్యాలయం నెలకొల్పేందుకు కేంద్రం సమ్మతించింది. ఆంధ్ర ప్రాంతంలోవున్న కళాశాలలు 136. భారత ప్రభుత్వం ఏర్పాటుచేసిన కమీషనువారు పరిపాలనా సౌలభ్యానికి, విద్యాసంబంధమైన నియంత్రణకు అనువుగా వుండాలంటే 30 కళాశాలలకు ఒక విశ్వవిద్యాలయం వుండాలనిసూచించారు. విశ్వవిద్యాలయం స్థాపించడం అన్నది అధికవ్యయంతో కూడుకున్న విషయమే. కాని విద్యాప్రమాణాల పరిపోషణకు అవసరమైన మార్గదర్శనానికి, నియంత్రణకూ వీలుగా విశ్వవిద్యాలయ స్థాపన అవసరమయింది

విశ్వవిద్యాలయానికి అనుబంధించిన కళాశాలల సంఖ్య మరీ ఎక్కువగా ఉన్నట్లయితే విశ్వవిద్యాలయ నిర్వహణపై భారం అధికంగా పడుతుంది. తత్ఫలితంగా పర్యవేక్షణ పటిష్ఠవంతంగాసాగదు. తుదకు ఉన్నత విద్యాప్రమాణం తగ్గిపోతుంది. అట్లా జరగకుండా చూడడం భారతీయ సమాజాన్ని చైతన్యవంతమైన సమాజంగా తీర్చిదిద్దడానికి ఎంతైనా అవసరం. వివిధ ఉత్పత్తి, పంపిణీ రంగాలలో సాంకేతిక విధానాల ఆధునీకరణ ద్వారా జీవన ప్రమాణాలను మెరుగుపరచుకోగలుగుతాం. దేశంలో ఇట్టి సాంకేతిక విప్లవాన్ని సాధించేందుకు ఉన్నత విద్యాస్థాయిని మెరుగుపర్చడం తప్పనిసరి కాగలదు. పాండిత్యగాపుండే విశ్వవిద్యాలయాల ద్వారా మాత్రమే ఇది సాధ్యపడుతుంది.

నాగార్జున విశ్వవిద్యాలయ కార్యక్షేత్రం ప్రస్తుతానికి ఆచార్య నాగార్జున ప్రాంతానికి 20 కిలోమీటర్ల పరిధిలోగల ప్రాంతానికి పరిమితం చేయబడింది విజయవాడ, తెనాలి, గుంటూరు, బాపట్ల ప్రాంతాలు ఇందులో చేరుతాయి. మరికొద్ది ప్రాంతాలు చేర్చాలంటే, ప్రస్తుతం విశ్వవిద్యాలయంకు 18 డిగ్రీకళాశాలలు, 6 పాలిటెక్నిక్ కాలేజీలు, ఒక వైద్యకళాశాల (బోధన), ఒక ఆయుర్వేద కళాశాల, 2 ఉపాధ్యాయ శిక్షణ కళాశాలలు ఉన్నాయి. ఈ కళాశాలలు ఆంధ్ర విశ్వవిద్యాలయ అంగీకారం పొంది క్రొత్తగా ఏర్పాటుచేసిన నాగార్జున విశ్వవిద్యాలయానికి అనుబంధించబడతాయి. ఈ విశ్వవిద్యాలయ ప్రాంగణాన్ని ప్రస్తుతానికి 20 కిలోమీటర్ల పరిధికిమాత్రమే పరిమితం చేయడంవల్ల ఒక ముఖ్యమైన ప్రయోజనం చేకూరుతుంది దానివల్ల తొలిదశలలో అనుబంధ కళాశాలల పరిపాలన సమర్థవంతంగా జరగడానికి అనువైన పరిస్థితి ఏర్పడుతుంది. అనతి భవిష్యత్తులో విద్యాప్రమాణాలు పెరిగి విశ్వవిద్యాలయంలో పోస్టుగ్రాడ్యుయేట్ విద్యా, పరిశోధన, ఉన్నత విద్యాభివృద్ధికి అతోధిక సదుపాయాలు కల్పించడానికిఅవకాశంకలుగుతుంది ముఖ్యంగా ఈ ప్రాంతంలో ఉన్నతవిద్యపట్ల ఆసక్తి కనపర్చేవారిసంఖ్య అధికంగావున్నది ఆంధ్ర విశ్వవిద్యాలయంలో పోస్టుగ్రాడ్యుయేట్ విద్యకుగల అవకాశాలు చాలా పరిమితం. ఈ ప్రాంతాలకుచెందిన విద్యార్థులు యితర విశ్వవిద్యాలయాలలో ప్రవేశించాలంటే ఆయా విశ్వవిద్యాలయాలు కొన్ని నిర్బంధాలు విధించాయి. తత్కారణంగా విద్యార్థులు ఉన్నత విద్యాసకాశాలకోసం దేశం నలుమూలలకు పోవలసివస్తున్నది విద్యార్థులు, తల్లిదండ్రులు దానివల్ల ఎన్ని యిబ్బందులకు గురిఅవుతున్నారో చెప్పనవసరంలేదు. ఇన్ని యిబ్బందులను ఎదుర్కొన్నప్పటికీ వారికి లభించేది నవతితల్లి ఆదరణమాత్రమే. ఎందువల్లనంటే స్వరాష్ట్రంలో చదువుకున్నవారు ఉద్యోగావకాశాల విషయంలో ప్రాధాన్యతను కోరడం సహజం. నాగార్జున విశ్వవిద్యాలయం ఉన్నతవిద్యావిషయంలో విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు సమకూర్చగలదని ముఖ్యంగా ఆర్థిక కారణాలవల్ల ఉన్నత విద్యార్జనకోసం దేశంలోని ఇతర ప్రాంతాలకుపోలేని సమాజంలోని బడుగువర్గాల విద్యార్థులకు ప్రయోజనకరంగా ఉండగలదని నా విశ్వాసం. అయిదవ పంచవర్ష ప్రణాళికాకాలంలో ఈ కేంద్రం అభివృద్ధికోసం షష్ఠ్యాబ్దపూర్తి నిధుల నుండి 62.50 లక్షలరూపాయల మొత్తం కేటాయించబడింది.

ఈ విశ్వవిద్యాలయానికి ప్రస్తుతం చైతన్యస్ఫూర్తిగల ఉపాధ్యక్షులు శ్రీ బాలయ్య అధిపతిగా ఉన్నారు ఆయన ఈ విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి పరచడంలో తమ కాలాన్ని తమశక్తిని వినియోగించగలరని నేను విశ్వసిస్తున్నాను

దేశంలో పలు విశ్వవిద్యాలయాలు ఆర్థిక పుష్టిలేక పోవడంవల్ల దుర్బలంగా ఉంటున్నాయి. నిధుల కొరతవల్ల వృద్ధిచెందలేక పోతున్న సంస్థలలో ఈ విశ్వవిద్యాలయం కూడా ఒకటి కాకూడదని నా ఆకాంక్ష. ఈ ప్రాంతం సుసంపన్నమైనది ప్రజలు ఉదార స్వభావులు. విద్యావకాశాలు ఎంతైనా ఉన్నవి. కనుక ఈ విశ్వవిద్యాలయాభివృద్ధికి ప్రైవేటురంగంనుండి అవసరమైన ఆర్థిక సహాయం పుష్కలంగా లభించగలదని నేను భావిస్తున్నాను. ఈ విశ్వవిద్యాలయంకూడా నాగార్జునాచార్యుని పేరువలెనే కీర్తిశిఖరాలనందుకొని ఉన్నత విద్యాకేంద్రమై దేశంలోని యితర ప్రాంతాలనుండి మాత్రమే కాక విదేశాలనుండి విద్యార్థులను ఆకర్షించగలదని నా ప్రగాఢ విశ్వాసం. రాష్ట్రపతి ప్రారంభోత్సవం చేయడం వల్ల ఈ విశ్వవిద్యాలయానికి ఒక వైశిష్ట్యం చేకూరింది. వారి శుభాశీస్సులతో ఈ విశ్వవిద్యాలయానికి సముజ్జ్వల భవిష్యత్తు చేకూరగలదని నా విశ్వాసం. ఈ విశ్వవిద్యాలయ ప్రారంభోత్సవ శుభ సందర్భమున ఈ ప్రాంత ప్రజలకు విశ్వవిద్యాలయ అధ్యాపక వర్గానికి, విశ్వవిద్యాలయంలో చదువుకొంటున్న విద్యార్థులకు నా హృదయపూర్వక అభినందనలను, శుభాకాంక్షలను అందజేస్తున్నాను

—

వందేళ్లనాటి కాలేజీలు

(4వ పేజీ కొరవ)

కూడా అధిగమించేశాము. 1886 నాటి లెక్కవక్కలు చూడండి : మెట్రిక్-12,880; ఎఫ్ ఎ.-2 988; బి ఎ-1,214; బి. ఎల్-161; బి. ఇ.-31; ఎం. బి. బి ఎస్.-58. ఈ దశాబ్దంలో బెంగాల్‌లో మెట్రిక్ అయినవారి సంఖ్య మద్రాసుకంటే 517 తక్కువే.

తర్వాత – అంటే 1887 నుంచి 1896 దాకా-చెప్పుకోదగిన ప్రగతిలేదు ఉద్యోగావకాశాలు సన్నగిల్లడం, టెక్నికల్ కోర్సులకే మంచి భవిష్యత్తు ఏర్పడడంతో మొత్తమ్మీద సంఖ్య అంతగా పెరగలేదు ఆ దశాబ్దంలో మెట్రిక్ పాసైన వారు 15,526 మంది; ఎఫ్ ఎ-7 257; బి. ఏ-2.917, లా-434, ఇంజనీరింగ్-34, మెడిసిన్-157.

దక్షిణాదిన ఈ విద్యావ్యాప్తికి తగిన విధంగా కళాశాలలూ పెరుగుతూవచ్చాయి. 1858 లో ఒక్క ప్రెసిడెన్సీ కాలేజీతో ప్రారంభమైన మద్రాసు యూనివర్శిటీ 1871 నాటికి వరకొండు ఎఫ్ ఎ; బి. ఎ. డిగ్రీ కాలేజీలను పొందింది. మరొక పదేళ్ళలో-అంటే 1881 నాటికి-కాలేజీలసంఖ్య ఇరవైఐదుకు పెరిగింది.

దాదాపు పాతికేళ్ళలో దక్షిణాదిన ఉన్నత విద్య యింత అభివృద్ధి చెందినా ఆ ఫలితం అన్ని ప్రాంతాలవారికీ సరిసమానంగా అందుబాటు అయిందనుకోకూడదు. మద్రాసు యూనివర్శిటీవల్ల తమిళులు లాభపడినంతగా ఇతరప్రాంతాలవారు లాభపడలేదు. 1866 లో ప్రెసిడెన్సీ కాలేజి విద్యార్థుల్లో ముప్పాతిక మంది తమిళులే కావడం ఇందుకొక ఉదాహరణంగా పేర్కొనవచ్చు అంతేకాదు; అప్పటి కాలేజీల్లో సగానికిసగం మద్రాసు, తంజావూరుజిల్లాలోనే వుండేవి. మద్రాసు సమీపానవున్న నెల్లూరు, చిత్తూరువంటిజిల్లాల వంటి ఆంధ్రప్రాంతాలకు కొంత అనుకూలతవున్నా, సర్కారుజిల్లాలుమటుకు తీవ్రంగా నష్టపోయాయి. మద్రాసు యూనివర్శిటీకి ఇరవయ్యేళ్ళనయస్సు వచ్చినా, ఉత్తర సర్కారుల్లో అరడజనుమించి పట్టభద్రులు లేరంటే ఆప్రాంతం ఎంత దిక్కులేనిదిగా వుండిందో వూహించుకోవచ్చు

1876 లో ప్రతిజిల్లాకు ఒక కాలేజి వుండాలని డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ ఇన్స్ట్రక్షన్ చేసిన సూచన సర్కారు జిల్లాలకు వరప్రసాదమయింది. మరో సంవత్సరానికి రాజమండ్రి కాలేజి ఫస్ట్ గ్రేడ్ కాలేజిగా రూపొందించబడింది; తర్వాత ఒక దశాబ్దంలో అది ఆంధ్ర ప్రాంతానికి విద్యాకేంద్రం అయింది. రాజమండ్రి కాలేజితో పాటు 1877 లో విజయనగరంలోను, 1878 లో విశాఖపట్నంలోను, 1884 లో కాకినాడ, గుంటూరులోను సెకండ్ గ్రేడ్ కాలేజీలు – అంటే ఎఫ్. ఎ. దాకా – ఏర్పడ్డాయి. ఆంధ్ర ప్రాంతంలో ఉన్నత విద్యాభివృద్ధికి బీజావాపం జరిగింది ఈ కాలంలోనే – దాదాపు వందేళ్ళ క్రితం అన్నమాట

ఆంధ్ర ప్రాంతంలో యిన్ని కాలేజీలు స్థాపించబడినా, కొంతకాలం కొరతతీరినా, చదువుల్లో తమిళులదే పైచేయిగాఉండేది. మద్రాసు విశ్వవిద్యాలయం స్థాపించింది మొదలు 1894 దాకా బి. ఎ. డిగ్రీలు పొందిన వారిలో 1900 మంది తమిళులు, 500 మంది మళయాళీలు, 450 మంది ఆంధ్రులు, 300 మంది కన్నడిగులు.

ఆర్ ఈ శతాబ్దారంభంలో "The Growth of Education and Political Development in India, 1898-1920" అనే పరిశోధనాగ్రంథంలో శ్రీమతి ఆపర్ణబసు- "From the last decade of the nineteenth century, the educational progress of Madras appears almost stationary" అంటుంది 1901 నాటికి మద్రాసు ప్రెసిడెన్సీలో పరాపరిన జిల్లాకు 20 సెకండరి స్కూళ్ళు వుండేవి; 380 పదరవు మైళ్ళకొక స్కూలు వుండేది 1889 నుంచి 1902 దాకా మెట్రిక్ విద్యార్థుల సంఖ్య ఏ సంవత్సరమూ 7 వేలను మించలేదు 1897 నుంచి 1902 దాకా బి. ఎ. డిగ్రీ విద్యార్థుల సంఖ్య ఎప్పుడూ వెయ్యికి తగ్గలేదు; 1,200 లకు దాటనూలేదు 1912 నాటి మద్రాసు ప్రెసిడెన్సీలో ముప్పయిరెండు కాలేజీలున్నా, విద్యార్థుల సంఖ్య 5 వేల కన్నా తక్కువే!

1916 తర్వాత ఆంధ్ర ప్రాంతం విద్యారంగంలో బాగా ముందడుగు వేసింది. 1916 నుంచి 22 లోగా కృష్ణాజిల్లాలో 980 విద్యాసంస్థలు స్థాపించబడ్డాయి; విద్యార్థుల సంఖ్య 28 580 మందికి పెరిగింది రాష్ట్రం మొత్తంమీద అప్పటికి ప్రథమస్థానంలో వుండిన తంజావూరు జిల్లాను కృష్ణాజిల్లా అధిగమించగలిగింది 1921–22 నాటి కృష్ణాజిల్లా జనాభాలో 5 5 శాతం విద్యావంతులు పురుషులసంఖ్య మాత్రమే తీసికుంటే విద్యావంతుల శాతం 8 5. అప్పటికి మద్రాసు నగరం తర్వాత కృష్ణాజిల్లాదే ప్రథమస్థానం.

సెన్సస్ లెక్కల ప్రకారం 10 వేల మంది పురుషులకుగాను విద్యావంతుల సంఖ్య యిట్లా వుండేది—

జిల్లా	1901	1911	1921
గోదావరి	94	137	201
కృష్ణ	69	114	151
గుంటూరు	47	71	111

ఇక నెల్లూరుజిల్లా విద్యావంతుల సంఖ్య చూడండి. 1919 నాటి మద్రాసు యూనివర్శిటీ కాన్వొకేషన్లో పట్టాలుపొందిన నెల్లూరుజిల్లావారి వివరాలివి-బి. ఎ.-14, బి.ఎ ఆనర్సు-2, ఎం.ఎ -1, బి ఎల్-2, ఎల్. టి.-5. ఆనాటి మద్రాసు ఇంజనీరింగ్ కాలేజిలో 5గురు, టీచర్స్ కాలేజిలో ముగ్గురు, వెస్లీకాలేజిలో ముగ్గురు, క్రిస్టియన్ కాలేజిలో 35 మంది, మెడికల్‌లో ఐదుమంది, రాయపురం మెడికల్ స్కూల్లో 12 మంది, లా లో 12 మంది, బాలికా కళాశాలల్లో నల్గురు, పచ్చయప్పలో 52 మంది, ఆయుర్వేద కళాశాలలో ఇద్దరు, వెటర్నరీలో ముగ్గురు, ఆంగ్లేయయూనివర్శిటీ కాలేజి, న్యూయింగ్టన్ కాలేజీల్లో ఒక్కొక్కరు, ప్రెసిడెన్సీలో 15 మంది నెల్లూరు యుండేవారు తిరువనావల్లిలో 4, విశాఖ మెడికల్ స్కూల్లో ఆర్గురు, కోయంబత్తూరు వ్యవసాయ కళాశాలలో ఇద్దరు, ఫారెస్టు కాలేజిలో ఒక్కరు, రాజమండ్రి ట్రెయినింగ్‌లో ముగ్గురు చదువుతుండేవారు అలీఘర్, తక్కా, హైదరాబాదు, బొంబాయిల్లో ఎనిమిదిమంది వుండేవారు.

మొత్తమ్మీద ఈ లెక్కవక్కలన్నిటినిబట్టి చూస్తే మద్రాసు విశ్వవిద్యాలయం స్థాపించినది మొదలు ఆంధ్ర విశ్వవిద్యాలయం ఏర్పడేదాకా- అంటే దాదాపు అరవయ్యేళ్ళ- ఆంధ్ర ప్రాంతంలో చదువు నత్తనడక నడుస్తూ వుండేది ఆంధ్ర విశ్వవిద్యాలయం ఏర్పడిన తర్వాతనే ఇక్కడ విద్యారంగం పురోగమించింది.

[ఆర్. సుందరలింగం పరిశోధనాగ్రంథం 'Politics and Nationalist Awakening in South India 1852 1891' శ్రీమతి అపర్ణబసు పరిశోధనాగ్రంథం, 1920 నాటి 'నెల్లూరుపత్రిక' వ్యాసానికి ఆధారాలు.]



సూర్యకళ—ప్రభాకరరెడ్డి (కె. వి. ఆర్) వీరి వివాహం 2 తేది నెల్లూరులో జరిగింది.

పెండ్లిండ్లు

అత్తిపల్లి వివాహం

బుచ్చి-స్వర్గీయ అత్తిపల్లి రఘురామరెడ్డి కుమార్తె, అంటే సదస్పాడు శ్రీ అత్తిపల్లి మల్లా రెడ్డి అన్న కుమార్తె, అంటే పొట్టేపాళెం సరదామ్మకుడు శ్రీ మోపూరు రామరెడ్డి దౌహిత్రి సౌభాగ్యవతి మైథిలికి; గూడూరు తాలూకా కొత్తపాళెం స్వర్గీయ ఎబా లక్ష్మణరెడ్డి కుమారుడు ప్రసేన్‌కుమార్ రెడ్డికి 5 తేదీ తిరుపతి బాలాజీ భవనంలో వరిణయం జరిగింది

కోవూరు పెండ్లి

కోవూరు అడ్వొకేటు శ్రీ కారెంపూడి శివకోటారెడ్డి కుమార్తె యమునకు, రుద్రకోట-శ్రీ మన్నెమేల రమణారెడ్డి పుత్రుడు వెంకటరమణారెడ్డికి ఇటీవల మోదేగుంటలో వైభవయుతంగా వివాహం జరిగింది.

కాపువీధి కళ్యాణం

నెల్లూరు కాపువీధి వాసి, 'వైట్‌కాలర్ రైతు' శ్రీ ఆనం ఆంజనేయులురెడ్డి సోదరుడు పవనకుమార్ రెడ్డికి; మహమ్మదాపురం—శ్రీ పి వెంకటరామరెడ్డి కుమార్తె మహితకు ఇటీవల టివ్రజాహాలులో వివాహం జరిగింది. కాపువీధివారి పెండ్లంటే ఆహూత సమ్మర్దంగా, టపుజా హోలు వైశాల్యానికి తగినట్లుగా వుంటుంది!

గుండ్లపాళెం వరుడు

నెల్లూరు తాలూకా గుండ్లపాలెం శ్రీ వెంకటరెడ్డికుమారుడు, పుణ్యావంతుడైన యువకుడు భాస్కరరెడ్డికి; వల్లిపాడు, శ్రీ రేబూరు రమాణారెడ్డి కుమార్తె దేవసేనకు ఇటీవల వధువు గృహంలో వివాహం జరిగింది.

ఈపూరు పెళ్ళిళ్ళు

ఈపూరు రాజ్యముఖ్యుడు శ్రీ దువ్వూరు పాపిరెడ్డి తన మనుమళ్ళకు, మనుమరాళ్ళకు ఇటీవల ఈపూరు మిట్టపాళెంలో వైభవంగా వివాహాలు జరిపాడు.

ఒకజంట: దువ్వూరు రంగారెడ్డి కుమార్తె నీరజ, వరిగొండ — శ్రీ కామిరెడ్డి సుందర రామరెడ్డి కుమారుడు దయాకరరెడ్డి రెండో జంట: కామిరెడ్డి సుందరరామరెడ్డి కుమార్తె స్నేహలత; గుడ్లూరువారిపాళెం, శ్రీ ఈపూరు నారాయణరెడ్డి కుమారుడు సుధాకరరెడ్డి.

బుచ్చి వివాహాలు

ఆ కందుకూరు ఇద్దరు పైజమా, ఆ జుబ్బా, ఆ గొడుగుతో, మాటలో, నడకలో, అభిప్రాయాలలో మార్పులేనిమనిషి; స్వర్గీయ బెజవాడ రామచంద్రారెడ్డి ఆభిమాని, అనుయాయి శ్రీ ఆవుల శేషారెడ్డి— తన మేనల్లుడు రేబాల సుబ్బరామరెడ్డి ఎం.కాం.కి, వెంకనపాళెం-శ్రీ రాపూరు వెంకటసుబ్బారెడ్డి తనయ పద్మతోను; తన కుమారుడు సాం హేమాహతాకు, కరసూతల శ్రీ రేగా వెంకరెడ్డి కుమార్తె ఇందిరతోను 29 తేది టవున్‌హాలులో వివాహాలు జరిపాడు.

సాయిమోహన్ సోదరి, విద్యావతి కుమారి జ్యోతి ప్రత్యేకంగా పత్రికలిచ్చి, స్వయంగా ఆప్యాయంగా పిలిచి, సాదరంగా స్వాగతంపలికి-పాతమిత్రులు అభిమానులకు ఎంతో ముదమును గూర్చింది.

ముఖ్య సవరణ

గతవారం "ఏడుకొండలు పెండ్లి" వార్తలోని శ్రీ నిమ్మపల్లి ఏడుకొండలు బి. వ. ఉద్యోగికాదు బి. వ. ఉద్యోగి—శ్రీ దువ్వూరి ఏడుకొండలు బావమరిది; సమితి ఉద్యోగి ఎన్. నాగేశ్వరరావు సోదరుడు. ఈసవరణను గమనించవలసిందిగా పాఠకులకు మనవి.

సేద్యం సాధ్యమా?

(5వ పేజీకొరవ)

దాక నమ్మకం తక్కువ. నాలుగు మాసాలలోగానే కోతకువస్తాయి, బాగావండుతాయి... కాని ఏంలాభం? దొంగనంబరు ప్రభుత్వ ధర రూ 714 లు అయితే, మార్కెట్ ధర రూ 610 లు! ఎకరాకు సికరంగా రెండుపుట్లుండినా, రైతుకు మిగిలేది రెండువందలు; లేకుంటే మూడు వందలు. ఆ మూడువందలు ఆ నాలుగు మాసాల అతని శ్రమకే చాలవే! పెట్టుబడిపెట్టి సేద్యంచేసే బదులు కూలికిపోతే నాలుగు మాసాలకు నాలుగైదు వందల రూపాయలైనా గిడ్తాయే! ఈనాటి వాస్తవ పరిస్థితి యిది.

ధరలకు సంబంధించి యింకో మోసం (మోసం అనడం పొరపాటు కాదనుకుంటాము!) కూడావుంది. ప్రభుత్వం రైతు నష్టపడి పోకూడదని కోరుకుంటున్నది; తాను నిర్ణయించిన ధర ముట్టచెప్తానంటున్నది. కాని ఆచరణలో అది జరగడంలేదు. వ్యాపారస్తులు పుట్టి రూ 610, 620 లకు మించి కొనడంలేదు. ప్రభుత్వ ధర యివ్వలపోవడమేకాదు, రైతుకు తక్కువ ధర చెల్లించి ప్రభుత్వధరకు రసీదు తీసుకొంటున్నారు ఇదిమరీ అన్యాయం అందువల్లనే మోసం అనవలసివస్తున్నది కలెక్టరు వగైరా అధికార్ల దృష్టికి యిది వచ్చిందో లేదో తెలియదు వచ్చివుంటే చర్య తీసుకోకుండా వుంటారని మేమనుకోము. వ్యాపారులు యింకోవిధంగాకూడా రైతుకు దోపిడిచేస్తున్నారు ధాన్యంపేరుతో తూముకు ఒకకిలో అదనంగా తీసుకుంటున్నారు. అంటే పుట్టికి షుమారు ఆరతూము ఎక్కువ యివ్వకోవాలి; అంటే వ్యాపారస్తుడు చెల్లించే ఆ తక్కువ ధరలోకూడా పుట్టికి రూ 15 లు రైతు కోల్పోవలసివస్తున్నదన్నమాట! జిల్లా అధికారులు రైతుల నష్టంలో మరీ నష్టం కల్గిస్తున్న పై రెండు అంశాలను గమనించి చర్యతీసుకోగలరని ఆశిస్తాము

ధరలకంటే తీవ్రమైన ఆందోళన కల్గిస్తున్న సమస్య వ్యవసాయకూలీల సమస్య. ప్రభుత్వం నిర్ణయించిన కనీసవేతనాలు చెల్లిస్తున్నారాలేదా అని పర్యవేక్షించుటకు రివిన్యూ అధికారులు, లేబర్ శాఖాధికారులు యిటీవల డెల్టా గ్రామాల్లో తిరిగారట నిరుపేదలైన వ్యవసాయకూలీలపట్ల ప్రభుత్వం ఆ మాత్రం శ్రద్ధ వహించడం; వారికి అన్యాయం జరక్కుండా చూడడం కనీస ధర్మం. కాని అధికార్ల బాధ్యత కనీసవేతనాలు అమలు జరపడమేకాదు; కనీస పనివేళలుకూడా అనుసరించేట్లు చేయడం ముఖ్యం. కాని వాళ్ళకు ఆ సమస్యేధ్యానంలో వున్నట్లులేదు. అంటే రైతు సంగతి వాళ్ళకు పట్టదు; కూలి విషయమే వారికి ప్రధానమన్నమాట ప్రభుత్వ విధానము, వైఖరి యిదికాదు; ఇరువురి శ్రేయస్సు దానికి ముఖ్యం. కాని ప్రత్యక్షంగా అది కనపడడంలేదు.

వ్యవసాయకూలీల వేతనాలు ప్రభుత్వం నిర్ణయించినదానికంటే ఎక్కువగానేవుంటున్నాయి మెట్ట తాలూకాల్లో కూలీలు ఎట్లున్నారో తెలియదు కాని, డెల్టాలోమాత్రం గొప్పదు తిరిగిపోతున్నాయి. అదే మగ బిడ్డ తేడాలేకుండా మనిషికి ఐదురు తక్కువ లేకుండా చినకూలిఇంది. కూలికాక వరికోతకు విధిగా మధ్యాహ్నం అన్నం పెట్టాలి; అవసరాన్నిబట్టి వారువేళకూడా పెడుతున్నారు పొద్దున్నే వచ్చేవారికి రెండుపూటలు భోజనం. కొన్నిచోట్ల కూలి, భోజనం, రవాణా సౌకర్యం కలిసి రోజుకు మనిషికి ఎనిమిది రూపాయలవుతున్నది. ఆకు కుప్పనూర్పిడి కూలిపద్ధతి యీయేడు కొత్తమార్పును పొందింది. అనాదిగా కుప్పకు కుంచెడు (4 మూంతలు లేక షుమారు 11 కిలోలు) ధాన్యం కూలీగా వుంటున్నది. ధాన్యంధరతోకాని, పని వేళలతోకాని సంబంధంలేని కూలియిది: కాని ఈ సంవత్సరం కొన్నిగ్రామాల్లో కుప్పకు ధాన్యం కూలి నిరాకరింపబడిందని, డబ్బు కూలిమే యేర్పడిందని తెలుస్తున్నది. కుప్ప కూలి ఒకగ్రామంలో పన్నెండు రూపాయలతో ప్రారంభమై పదిహేను రూపాయల వరకు పెరిగిందట. ఇంకో గ్రామంలో 'ఫిక్సెడ్‌రేట్' అంటారే, ఆవిధంగా పదహారు రూపాయలట. ఆ గ్రామంలో కుప్పలో సాయంత్రం ఆరగంటలవరకు పనిచేస్తారట పని కొరవపడితే, మరురోజు పదహారు రూపాయలిచ్చి చేయించుకోవాలి. ఇది గలిబిలుబ్లుకాదు, పద్ధిబటాలు. కుప్పనురవడానికి ఎకరాకు ముగ్గురు పడతారు. పదిహేను, పదహారు రూపాయలిచ్చి కుప్పనూరిపించుకోవాలంటే ఎంతవుతుందో ఆలోచించండి. ధాన్యంధర తగ్గిపోవడమే ధాన్యంకూలి డబ్బుకూలీగా మారడానికి కారణం. రైతేమో పుట్టి రూ 1400 లు అమ్మినప్పుడుకూడా కుప్పలో కుంచెడు ధాన్యం కూలిఇచ్చాడు. వ్యవసాయకూలి మాత్రం ధాన్యంధర తగ్గేటప్పటికి, డబ్బు కూలి గుంజుతున్నారు. రైతుకు జరగదు; కూలివారికి చెల్లుతుంది!

కూలీరేటు పెరిగినా ఫరవాలేదు; చేసే పనే రోజురోజుకు తగ్గిపోతున్నది. వ్యవసాయకూలీ ఉదయం 10 మొదలు 11 గంటలవుకాని పనిలో దొంగడంలేదు. ఉదయం 3–3½ గంటలు, మధ్యాహ్నం 2½ గంటలు పనిచేస్తున్నారు సరాసరి రోజుకు ఐదుగంటలు పనిచేస్తారు. ఇది వరకు ఒకరు చేసేపని, యిప్పుడు ఇద్దరు చేస్తున్నారు. రైతును కృంగదీస్తున్నది, నష్టపరుస్తున్నది, వ్యవసాయమంటే విరక్తి కల్గిస్తున్నది మరి ఈ తక్కువపని, ఎక్కువ కూలిపద్ధతే!

పై వివరించిన సమస్యలతో రైతు సతమతమైపోతున్నాడు; సంక్లిష్టపరిస్థితిని ఎదుర్కొంటున్నాడు; సహనం కోల్పోతున్నాడు; ఆడకత్తెరలో పడి నలిగిపోతున్నాడు. రైతుకష్టసానుభూతిచూపవలసిన, ఆకన్నిదారి తాలివడవలసిన సమయం యిది ఈ విషమపరిస్థితినుండి అతన్ని కాపాడి, తిరోత్పత్తిని కాపాడుకోవలసిన తరుణం యిది ఈ అవసరాన్ని ప్రభుత్వం గుర్తించగలదని ఆశిస్తాము.

మాకోసమా....?

(5వ పేజీకొరవ)

శ్రీ ఆనం వెంకటరెడ్డి ఉత్పత్తిదారుకు కొనుగోలుదారుకు మధ్య దళారులుండరాదని. కూపారాన్నిబట్టి ధర నిర్ణయం కావాలని అన్నారు.

రఘురామయ్యగారు మెత్తమెత్తగా పొగాకు వ్యాపారులను మందలించారు; రైతులను ఊరడించారు. లాభాలన్నీ తామే కాజేయాలని వ్యాపారులు ప్రయత్నిస్తే ప్రభుత్వం గమ్మునుండదని; లైసెన్సులు రద్దు చేయడం, ఎరువులు, వ్యాగన్లువంటి వసతులు నిలిపివేయడం జరుగుతుందని; వ్యాపారులు మరీ మితిమీరితే పొగాకు పరిశ్రమను జాతీయం చేయడానికైనా వెనుకాడబోమని రఘురామయ్య హెచ్చరించారు. యార్డులు పెట్టినంతమాత్రాన, బోర్డు వ్యాపారంలో ప్రవేశించినంతమాత్రాన సమస్యలు పూర్తిగా పరిష్కారం కావన్నారు అందరూసమన్వయంగాపనిచేస్తేనే పొగాకు పరిశ్రమ పదికాలాలు తొడిగి బంగారురంగులీనగలదన్నారు.

కావలి బి. కాం. ఉపాధ్యాయుడు శ్రీ దక్కా సత్యనారాయణగుప్త స్వాగతించారు; కడాన శ్రీ గురజాల వెంకటరామయ్య వందనాలతో పొగాకు సభ ముగిసింది.

తర్వాత కొండపనాయుడు సారథ్యంలో 'ఐదు లాంతర్ల' నుండి కరెంటు దీపాల సమితి కార్యాలయందాకా మంత్రులను నెమలి సింహాసనారూఢులను చేసి దడదడలుగా ఊరేగించారు. దారి పొడవునా విద్యుత్ కాంతులు విరగకాశాయి, బాణాసందాలు ఆకాశాన్ని తూట్లు పొడిచాయి; జనసందోహంతో వీధులు కిటకిటలాడాయి; వినువీధిలోని చుక్కలు చెట్టమీసికి వాలినాయా అన్నట్లు రంగురంగుల విద్యుద్దీపాలతో ఆవరణం సింగారించుకున్నది.

సమితి కార్యాలయావరణంలో 'బలహీనవర్గాల సభ'ను ఏవిధంగానూ బలహీనుడుకాని శ్రీ ఆనం భక్తవత్సలరెడ్డి అధ్యక్షించాడు. ఎమ్మెల్యే శ్రీ నానాదాసు సోషలిజం మూలసూత్రాలను వల్లించాడు; కొత్త ఎమ్మెల్సీ శ్రీ ఎం. మాధవరావు బలహీనవర్గాల సంక్షేమానికి తనశక్తికొలది కృషిచేయగలనని వినమ్రతతో హామీ యిచ్చాడు. లాయరు శ్రీ వి వి. నరసింహారావు చిత్తశుద్ధితో ఇరవైసూత్రాలు అమలు కాకపోతే దేశంలో పాసిస్టు శక్తులు తలెత్తుతాయన్నాడు; శ్రీ రావిపాటి మహానంద కౌటిల్యుని అర్థశాస్త్రంతో నేటి పరిస్థితిని సమర్థించాడు. గిరిజన ప్రతినిధి అట-కోటయ్య అనే అయన ఒక వినతిపత్రం చదివిందుకున్నాడు. అందులో 20 సూత్రాలను పొగిడాడు; ప్రభుత్వాన్ని బ్రహ్మాండంగా శ్లాఘించాడు అంతటితో గమ్మునుండి వుంటే సభ రంజించి వుండదు. గిరిజనులకు జరగాల్సినంత మేలు జరగడం లేదని, మంత్రివర్గంలో స్థానం యివ్వలేదని లేని అక్కసు వెళ్ళగక్కుకున్నాడు ఉపన్యాసంలో.

ఆ అవకతవక ప్రసంగం రఘురామయ్య గార్ని ఉద్రేకపరచినట్లుంది. ఇక అది ఉపన్యాసంకాదు-సింబెట్టి ఉడిగి కడిగి పారేసినట్లు సాగింది. బాలియన్ సిజర్‌లో మార్క్ ఆంటొనీ ఉపన్యాసం మాదిరి వుంది రఘురామయ్యగారి ప్రసంగం-అని ఒకరు వ్యాఖ్యానించారంటే, ఇక ఆ ధాటి ఊహించుకోండి.

ఇదంతా మోసం అనడం ఎవర్ని మోసం చేయడం? ఇందిరమ్మ ఇక్కడలేదనేనా ఈ విచ్చికూతలు? పెట్టిదానికి తొలగించింది ఎవరికోసం? మీ కోసమా, మాకోసమా? ఎమర్జెన్సీ తర్వాత 60 లక్షల మందికి ఇళ్ళస్థలాలిచ్చింది మీ కోసమా, మాకోసమా? కూడాబ్బరాథ సద్దా పొలాలు, వట్టి ఆస్తులు పెరుక్కున్నామే; మీ కోసమా, మాకోసమా? పార్లమెంటో ఐదు నిమిషాల్లో అస్పృశ్యతా నివారణ దట్టా లేశామే, మీకోసమా, మాకోసమా? రాజ్యాంగాన్ని సోషలిస్టు సమాజంవైపు మళ్ళిస్తున్నామే; ఎవరికోసం? అత్యవసర వస్తువుల తర్వాత ధరలు తగ్గాయాలేదా? తగ్గితే బాగుపడిందెవరు? కులాలు,మతాలు, వేర్పాటు వుండకం మనకిష్టం. ఉన్నవని ఒకర్నొకరు తిట్టుకొని లాభమేమిటి? తరతరాలు గిరిజనులు తమలో వున్న లేదాలు పోగొట్టుకోగల్గుతున్నారా? ఆ తేదాలు తొలగించుకోకుండా ఒక్కసారిగా పెద్దవాళ్ళలో మార్పు రావాలంటే సాధ్యమా? మార్పు అనేది ప్రశాంతంగా రావాలి; సంఘర్షణ లేకుండారావాలి. అంతేకాని తిట్టుకుంటూ కూడుంటే ఏ లాభం?

—ఇట్లా నాటకీయంగా సాగింది రఘురామయ్యగారి ప్రసంగం. మంత్రి శ్రీ దమ్మోల హనుమయ్య-బీదకిర్చిన భూములను ధనికుల హస్తగతమైన విషయాన్ని తమ దృష్టికితెస్తే తగినచర్య తీసుకుంటామన్నారు ఈ సభల సూత్రధారుడు శ్రీ గొట్టిపాటి కొండపనాయుడు మంత్రులు రఘురామయ్య, హనుమయ్యగార్లను కీర్తించి; కావలి మా. త. బ్యాంకు తన చేయిజారిపోయినందుకు కాంగ్రెస్ కోర్పడంలేదని; తాను ముఖ్యమంత్రినే బలపరుస్తూ, రఘురామయ్య అడుగుజాడల్లో నడుస్తానని డిక్లేర్ చేసుకున్నాడు మాజీ సమితిరాజా శ్రీ వి. అయ్యపరెడ్డి స్వాగతించాడు.

మొత్తానికి కావలి సభలు కళకళలు కల్గించాయి మళ్ళీ తులాభారం సరితూకం కానదానికి ఏ వేదిక వుండబోతుందోననే ఊహాగానం జనంలో వినవచ్చింది.

దీనికొక కొసమెరుపు — కలిగియాదిరెడ్డి వగైరా ప్రతిపక్షీయులు రఘురామయ్య, హనుమయ్యగార్లను బి. వి లో సందర్శించుకుని, ఏర్లమ్మన పదివదకొండు ఏనుగకొండం పూలమాలలు మెడల్లోవేసి దణ్ణం పెట్టి వచ్చారట!

In the Court of the Subordinate Judge of Anantapur

S. C. No 24/76

సిండికేటు బ్యాంకు —వాది

1) యెరికల లింగమ్మ 2) యెరికల పెద్ద రామన్న— అనంతపురం

1, 2 ప్రతివాదులకు సమను

పై దావా మీయొక్క అపీలియన్సుగాను తే 8-10-1976 ది నాడు 10-30 గంటలకు వాయిదా వేయబడినది. మీరు రానియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

—బి ఆర్. విశ్వమూర్తి, అడ్వకేటు

In the Court of the Subordinate Judge of Anantapur

S. C. No. 25/76

సిండికేటు బ్యాంకు —వాది

యెరికెల గంగన్న, అనంతపురం —ప్రతివాది

1 వ ప్రతివాదికి సమను

పై దావా మీయొక్క అపీలియన్సుగాను తే 8-10-1976 ది నాడు 10-30 గంటలకు వాయిదా వేయబడినది. మీరు రానియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

—బి. ఆర్. విశ్వమూర్తి, అడ్వకేటు

జిల్లావార్తలు


(5వ పేజీకొరవ)

గల్లగనే మాట్లాడారు. సమష్టి వ్యవసాయ సంఘాలు, కొంతమంది హరిజనులు వ్యక్తిగత పట్టాలు కోరడాన్ని ప్రస్తావించి, ప్రభుత్వం యిచ్చే భూములు సంఘాల ద్వారా అయితే కాపాడుకోడానికి, వసిచేసుకొని అభివృద్ధికి రావడానికి వీలవుతుందని, వ్యక్తిగత పట్టాలైతే ఆ భూములు తిరుగా భూస్వాములక్రిందకు పోయే ప్రమాదముందని చెప్పి, హరిజనులు బాధ్యతాయుతంగా వ్యవహరించకపోతే వారికి భవిష్యత్తే లేదని, వారు తమ ప్రయోజనాలకు వ్యతిరేకంగా వ్యవహరించిన వారవుతారని అర్జునరావుగారు హెచ్చరించారు.

మంత్రి బృందానికి శ్రీహరినాయుడు అనాది మధ్యాహ్నం ఐదే విందు చేశాడు.

మంత్రి మహేంద్రనాథ్ సభలు, సమావేశాలు

నెల్లూరుకు ఇదివరకు ఒక్కరే మంత్రి; నాలుగునెలలనుండి రెండోమంత్రికూడా ఏర్పడ్డాడు. ఇరవైసూత్రాల ఆర్థికకార్యక్రమం నెలసరి సమీక్షకు జిల్లాకొకమంత్రి నియమించడంతో; మనజిల్లాకు మంత్రి మహేంద్రనాథ్. మహేంద్రనాథ్ ప్రతినెలా వస్తారు; సమీక్షా సమావేశంలో పాల్గొనడమే కాకుండా, ఇతరానేకకార్యక్రమాల్లో రెండు మూడురోజులు గడిపిపోతున్నారు. స్వతహా మంత్రిపదవి పట్టుపుంత్రిసభలే ఎక్కువా అనిపిస్తున్నాయి. ఒకరికి ఇద్దరు మంత్రులుండడం మనసమస్యలకు, మనకోర్కెలకు ఎక్కువబలంగదా!



రావూరుసమితి విద్యాధికారులు అప్పర్ ప్రాథమిక పాఠశాలకు 4 తేది రిబ్బన్ కత్తిరిస్తున్నాడు ఎం ఎల్. సి. ఆనం నారాయణరెడ్డి ప్రక్కనవున్న వ్యక్తి రావుల వెంకయ్య.

ఈనెల సమీక్ష సమావేశం 13 తేది ఆత్మకూరులో జరిగింది. మహేంద్రనాథ్ తోపాటు మనమంత్రి వెంకటరెడ్డి, ఎం.పి.లు, ఎం. ఎల్ ఎ.లు. ఎం ఎల్ సిలు అందరూపాల్గొన్నారు. మధ్యాహ్నం సమీక్ష సమావేశానికి ముందు మహేంద్రనాథ్ ఆత్మకూరు హరిజనవాడలు, హోస్టళ్లు చూచారు. అధికార అనధికారులనుకలుసుకున్నారు ప్రజలనుండి ఓపిగ్గా అర్జీలు స్వీకరించారు; శాంతంగా సాంతంగా సమాధానాలు చెప్పారు 10 వేల రూపాయల ఇందిర మహిళామండలి భవనానికి వునాదిరాయి వేశారు.

మధ్యాహ్నం ఇరవై సూత్రాల సమీక్ష సమావేశంలో మహేంద్రనాథ్ మాట్లాడుతూ, బలహీనవర్గాలవారికి యిస్తున్న స్థలాల్లో చౌకగా యిళ్లు నిర్మించి యిచ్చే పథకం చౌకటి ప్రభుత్వం ఆలోచనలో వున్నట్లు చెల్లడించారు. ఇండ్లస్థలాల సేకరణకు నెల్లూరుజిల్లాకు 17 లక్షల 68 వేల రూపాయలు కేటాయించబడిందని, గత నాలుగు మాసాలలో 228 ఎకరాలు సేకరించబడి, 3885 మంది హరిజనులు గిరిజనులకు పట్టాలివ్వబడినాయని మహేంద్రనాథ్ చెప్పారు. మిగులుభూములు, బంజరు భూముల పంపకంలో జిల్లా ప్రగతిని మంత్రి సంతృప్తిని వెలిబుచ్చారు. సహకార సమష్టి క్షేత్రాలనిర్మాణంలో జిల్లాఅధికార్ల శ్రద్ధాసక్తులను మంత్రి కొనియాడారు.

కలెక్టరు అర్జునరావు ఇంతవరకు జిల్లాలో 40278 ఎకరాల మెట్ట, 6375 ఎకరాల మాగాణి, మొత్తం 61653 ఎకరాలు మిగులుభూమి తేలిందనీ; ఇందులో 7809 ఎకరాల మెట్ట, 512 ఎకరాల మాగాణి 7188 మందికి పంచబడిందని వివరించారు. తాలూకా కేంద్రాల్లో ప్రయివేటు వ్యాపారుల ద్వారా కాకుండా, సూపరింటెండ్ ద్వారా చక్కెర పంపకం చేయించమన్న సభ్యుల సూచనను ప్రస్తావించి, త్వరలో అటువంటి ఏర్పాట్లు చేయగలమన్నారు.

ఎం.ఎల్.ఎ. శ్రీ పి. చెంచురామయ్య ఉదయగిరితాలూకాలోని గండిపాళెం ప్రాజెక్టు, రాజపాడు, నందవరంగ్రామాల్లో జరిగిన బంజరుభూముల పంపకాన్నిగూర్చి ఒకసారి విచారణ జరిపించవలసిందిగా కోరాడు. చెంచురామయ్యకు ఎప్పుడు ఏదో ఒక గొడవ వుంటుంది! రావూరు శాసనసభ్యుడు శ్రీ నువ్వుల వెంకటకృష్ణనాయుడు పేదవాళ్ళకిచ్చే స్థలాల్లో యిండ్లు కట్టుకోడానికి గ్రాంటు యివ్వనవసరంలేదిగా కోరాడు. 836 మైనర్ ఇరిగేషన్ చెరువుల పునరుద్ధరణకు 2 కోట్ల 70 లక్షలు శాంక్షన్ చేయవలసిందిగా శ్రీ ఎం. నానాదాస్ కోరాడు. ఈ చెరువుల క్రింద అదనంగా 41 వేల ఎకరాలు సాగుకాగలదని నానాదాస్ చెప్పాడు.

మంత్రి శ్రీ ఆనం వెంకటరెడ్డి 1978 మార్చిలోగా జిల్లాలోని అసంపూర్తివు ఇరిగేషన్ పనులన్నీ పూర్తికాగలవని, తర్వాత కొత్తవనులు చేపడుతామని చెప్పారు. డి. కామాక్షయ్య, కె. శ్రీహరినాయుడు, కొండపనాయుడుగారలు కూడా చర్చలలో పాల్గొన్నారు.

* * *

మంత్రి మహేంద్రనాథ్ అమంచర్లవద్ద కనుపూరు కాల్వకు ఒక లిఫ్ట్ యిరిగేషన్ స్కీముకు శంకుస్థాపన చేశారు. అమంచర్ల వద్ద 232 ఎకరాల బంజరు భూమి, ఖాళీగా వర్గాల వారికి, 65 ఎకరాలు 26 గిరిజన కుటుంబాలకు యిచ్చారట సహకార వ్యవసాయ క్షేత్రాలుగా ఈ భూములు లిఫ్ట్ యిరిగేషన్ సౌకర్యాన్ని పొందుతాయి.

మహేంద్రనాథ్ పొట్టేపాళెం వనమహోత్సవంలో పాల్గొన్నారు. నెలరోజుల్లో జిల్లాలో లక్ష చెట్లు నాటగలమని కలెక్టరు అర్జునరావు చెప్పారు. మహేంద్రనాథ్ చంద్రమౌళినగర్ సమష్టి వ్యవసాయక్షేత్రాన్ని సందర్శించారు దేవరపాళెంలో ల్యాండ్ ఆర్ సైజేషన్ స్కీముకు ప్రారంభోత్సవం జరిపారు. ఇక్కడ 108 ఎకరాల మిగులు భూమి, 92 ఎకరాల బంజరు భూమి 176 హరిజన గిరిజన కుటుంబాలకు పంపకం చేయబడింది. లక్ష రూపాయల ఖర్చుతో పది ఫిల్టర్ పాయింట్లు దించబడి ఆయిల్ యింజన్లు అమర్చబడ్డాయి.

సూళ్ళూరుపేట దొంగతనం

సూళ్ళూరుపేటలో దొంగతనాలు రోజురోజుకూ మితిమీరిపోతున్నాయి. ప్రతిదినం ఎక్కడో ఒకదోట దొంగలు పడ్డారనే వార్తలు వస్తున్నాయి. ఇటీవల సమితి ఆఫీసు 'శేర్' గోడౌన్లో 29 ఆయిల్ బిస్కట్లు, 9 బస్తాల ఆహార పదార్థాలు దోచుకపోయారు. గోడౌన్ చుట్టూ పిల్లకాయలు పడుకునే వున్నారట; వాచ్‌మన్ వాటికి అడ్డంగా పడుకుని కాపలా కాస్తూనే వున్నాడట; గోడౌన్ వేసిన తాళంచెవులు గుమాస్తావద్ద భద్రంగా వుండనేవున్నాయట. అసలేమీ, గోడౌన్ గది సుద్దంగా లూటీ అయింది! లోగుట్టు పెరుమాళ్ళకెరుక!

పోలీసు కాస్త శ్రద్ధవహించకపోతే సూళ్ళూరుపేటయు ఒక ప్రతికాంతి శిరచ్ఛాది అయ్యేట్టుంది!

(మొదటిపేజీకొరవ)

లేదు. కానీ ధరలు అదువులో పెట్టాలన్నా, వస్తువులకొరత లేకుండాచేయాలన్నా-విద్యుత్ వలె- మార్కెట్‌లో దించడానికి ప్రభుత్వం వద్ద స్థాకువుండాలి అదిలేకుండా ఏ అధికారీ ఏమిచేయలేడు వ్యాపారులతో మంతనాలవల్ల సమస్య పరిష్కారంగాదు. నెల్లూరులో అదే జరిగింది. ఎక్కడికక్కడ వుత్పత్తి అయి, ఎకరంతటవారు యితర పోట్లనుండి దిగుమతిచేసి మార్కెట్‌మీద తోస్తే కొరతలేకుండా అవుతుందికాని; వ్యాపారులను బ్రతిమలాడి ఒకటి రెండు లారీలు తెప్పిస్తే ఎట్లా సరిపోతుంది? ప్రజల అవసరాలు ఎట్లా తీరతాయి? అందువల్లనే నూనెకొరత ఆలజడి కల్గి చింత చల్లలో కూడా కలకలం కలిగింది. బ్లాక్‌మార్కెట్ ధర కిలో రూ 10-00 ల వరకు పోయింది. రిపైన్డ్ ఆయిల్, డాల్డాలకు గిరాకివచ్చింది

ఈ పరిస్థితులకు జిల్లాఅధికార్లు ప్రభుత్వ దృష్టికి తెచ్చారో, లేక ప్రభుత్వమే తెలిసికొన్నదో ఏమోకాని ధర కంట్రోలను రద్దుచేస్తూ వుత్తరువు వేసింది దానిమీదట కలెక్టరు వ్యాపారులతో ఒక సమావేశం జరిపి, గరిష్ఠ ధరలకు వారిని వొప్పించింది. ఇతరజిల్లాలనుండి పుష్కలంగా తెప్పించే ఏర్పాటుచేశాడు. కలెక్టరు నిర్ణయించిన గరిష్ఠ ధర హోల్‌సేల్‌గా కిలో రూ 7-85; చిల్లరగా రూ 8-00 లు. ఏ పరిస్థితుల్లోను ఈ రేటుకుమించి అమ్మకూడదని అదేశించినట్లున్నారు; వ్యాపారులందుకు తల లూపినట్లున్నారు వారంరోజులపాటు అనవసరంగా ఆందోళన పరచిన ఈ సమస్య ఈ విధంగా పరిష్కారమైంది. వేరుశనగ నూనెకు యిక తిప్పలు తప్పనట్లు. ఒకటి రెండురోజుల్లో మార్కెట్‌లో మామూలుగా లభించవచ్చు ఈ సమస్య యింత తొందరగా సుఖాంతమైనందుకు సంతోషిస్తున్నాము; ప్రభుత్వాన్ని, జిల్లా అధికార్లను మరొకసారి అభినందిస్తున్నాము.

మేము-మీరు

(4వ పేజీ కొరవ)

కోవూరు గాంధీబొమ్మ

కోవూరు పార్కులోని గాంధీబొమ్మ దుస్థితినిగూర్చి 'జనవాణి' శీర్షిక (సెప్టెంబరు 10) లో శ్రీ తోటరమణయ్య వ్రాసింది అక్షరాలా నిజం. మొన్నొకరోజున ఆ విగ్రహం చూచాను; కుడికాలు విరిగి వ్రేలాడ్తుంది. చాలాబాధ కల్గింది. మీకు వ్రాయాలనుకున్నాను. తోటరమణయ్య వేళ ప్రచురింపబడింది.

విగ్రహాన్ని బాగుచేయించడం చాలా దిన్నవని అక్టోబరు 2 తేది నాటికి బాగు చేయించడం సముచితంగా వుంటుంది. ఆ పని కోవూరీయుల చేతకాకపోతే ఆ విగ్రహాన్ని తొలగించనైనా తొలగించడం మంచిది.

గూడూరు —ఎం ఎన్.పి కృష్ణమూర్తి

ఉత్తరక్రియలు



ముమ్మారెడ్డి ఆదినారాయణారెడ్డి

ఆరుగొండ

తే 12—9—1976 ది ఆదివారము

నెల్లూరులో స్వగృహమున స్వర్గస్థులైన వారి ఆత్మ శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ మా శ్రద్ధాంజలి సమర్పిస్తున్నాము.

ఉత్తరక్రియలు

తే 27—9—1976 ది సోమవారము గూడూరు తాలూకా, ఆరుగొండలో మా స్వగృహమైన జరుగును-

ఇట్లు,

హైమావతమ్మ (భార్య)

అల్లుళ్ళు	కుమార్తెలు
వీలూరు దయాకరరెడ్డి,	రామసుబ్బమ్మ
వీలూరు ఆదిశేషారెడ్డి	సుహ్యాల్లత

Rotary Free Eye Camp

ఉచిత నేత్ర చికిత్స శిబిరము

ఉదయగిరి - నెల్లూరుజిల్లా (ఆం. ప్ర.)

నెల్లూరు రోటరీక్లబ్బు సభ్యులు వై ఉచిత నేత్రచికిత్స శిబిరము (EYE CAMP) తే 26—9—76 ది ప్రారంభించి, వారంరోజులపాటు నిర్వహింపబడును. ఉచిత్ర పొందగోరువారు కంటిపొర (Cataract) ఆపరేషన్ చేయించుకొనదలచినవారు తే 26—9—76 ది ఉదయం 7 గం. హాజరై పరీక్ష చేయించుకొనవలెను. కంటిపొర ఆపరేషన్ చేయించుకొనువారు వారికి సహాయముగ ఒక మనిషిని తెచ్చుకొనవచ్చును. కన్ను ఆపరేషన్ చేయించుకున్నవారికి వసతి, ఆహారము, కంటి అద్దములు ఉచితము.

Immunisation, Family Planning కూడా వై శిబిరములో నిర్వహింపబడును.

—పరీక్ష స్థలము—

అల్లూరు రామిరెడ్డి జూనియర్ కళాశాల - ఉదయగిరి

26.9.76 ఆదివారం ఉదయం 7 గంటలకు

— రోటరీక్లబ్బు సభ్యులు—నెల్లూరు

రాయవరపు శంకరయ్య & సన్సు

క్లాత్ మర్చంట్స్. ట్రంకురోడ్డు. నెల్లూరు.

బెనిఫిట్ స్కీములో గెలుపొందిన నెంబర్లు

11 వ గ్రూపు : 9 వ డ్రా

గెలుపొందిన నెంబరు : 53 పి. ధనుర్మయి

12 వ గ్రూపు : 7 వ డ్రా

గెలుపొందిన నెం : 6 పి. సక్కుబాయి

13 వ గ్రూపు డ్రా త్వరలో జరుపబడును. మెంబరుగా చేరండి.

Edited, Printed & Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore (A P.)